PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 173 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- శుక్రవారం 20 జూన్ 2025


## సిసి రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి




## ఎల్‌బి స్టేడియంలో నేడు యోగా






## మన సంస్కృతిని మన భాషలోనే
# అర్థం చేసుకోగలం

☛విదేశీ బాషలను దూరం పెట్టే రోజులూ వస్తాయి

☛పుస్తకావిష్కరణ కార్యక్రమంలో అమిత్ షా వ్యాఖ్య

**న్యూఢిల్లీ, జూన్ 19(పిసీడబ్ల్యూ న్యూస్):** మన దేశాన్ని, మన సంస్కృతిని, మన మతాన్ని అర్థం చేసుకునేందుకు ఏ పరాయి భాష సరిపోదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. మాతృభాషలోనే దీనిని అర్థం చేసుకోగలమని అన్నారు. విదేశీ భాషలతో సంపూర్ణ భారతీయ మిగతావి 2లో



## మెట్రో రెండో దశకు
# అనుమతించండి

☛హైదరాబాద్ ట్రాఫిక్ సమస్యకు ఇదే పరిష్కారం

☛76.4 కిలోమీటర్ల పొడవైన మెట్రో ఫేజ్-2 డిపిఆర్ అందించాం

☛కేంద్రమంత్రి ఖట్టర్‌తో భేటీలో సిఎం రేవంత్ రెడ్డి వినతి

☛బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్‌తోనూ చర్చలు

**న్యూఢిల్లీ,జూన్ 19(పిసీడబ్ల్యూ న్యూస్):** మెట్రో రెండోదశకు వెంటనే అనుమతులు ఇవ్వాలని సిఎం రేవంత్ రెడ్డి కేంద్రాన్ని కోరారు. ఢిల్లీలో కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ తో ఆయన నివాసంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు సమావేశం అయ్యారు. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగరంలో 76.4 కిలోమీటర్ల పొడవైన మెట్రో ఫేజ్-2 అవసరం ఎంతో ఉందని కేంద్ర మంత్రికి దృష్టికి తీసుకెళ్లారు సీఎం. రూ.24,269 కోట్ల విలువైన ఈ ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వంతో కలిసి ఉమ్మడి ప్రాజెక్టుగా చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని వివరించారు. మెట్రో ఫేజ్-2 సాకారమైతే నగరంలో రాకపోకలు వేగంగా కొనసాగడంతో పాటు రహదారులపై రద్దీ కూడా తగ్గుతుందని వెల్లడించారు. అలాగే, సుస్థిరాభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని కేంద్ర మంత్రి ఖట్టర్ కు సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఇక, పట్టణ వ్యవహారాల శాఖ సూచన మేరకు అవసరమైన సవరణలు చేసి ప్రాజెక్టు డీపీఆర్ సమర్పించిన విషయాన్ని కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ కి సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చినట్లు గుర్తు చేశారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్-ఎఎ ఆవశ్యకతను దృష్టిలో పెట్టుకుని ఇతర శాఖల నుంచి అవసరమైన అనుమతులు ఇప్పించాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మిగతావి 2లో

## బనకచర్ల ప్రాజెక్టు అంశంలో
# అభ్యంతరాలను వివరించాం

☛పోలవరం- బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వొద్దని ఫిర్యాదు

☛కేంద్రమంత్రి పాటిల్‌ను కలిసిన సిఎం రేవంత్, ఉత్తమ్



**న్యూఢిల్లీ,19(పిసీడబ్ల్యూ న్యూస్):** బనకచర్ల ప్రాజెక్టు అంశంలో తమకు ఉన్న అభ్యంతరాలను కేంద్రమంత్రికి వివరించామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. బనకచర్ల ప్రాజెక్టు పట్ల తెలంగాణ ప్రజల్లో తెలంగాణ రైతుల పట్ల ఆందోళన ఉందని, గోదావరి కృష్ణ నుంచి 1500 టీఎంసీల వాటర్ తెలంగాణకు బ్లాంకెట్ ఎన్‌వోసి ఇస్తే దాని ద్వారా కోటిన్నర ఎకరాలకు నీళ్లు అందించగలుగుతామని అన్నారు. దేశ రాజధాని ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం కేంద్ర జల శక్తి మంత్రి సీఆర్ పాటిల్ తో సమావేశమయ్యారు. పోలవరం , బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వొద్దని ఫిర్యాదు చేశారు. భేటీ ముగిసిన అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.. బనకచర్ల లింక్ ప్రాజెక్టు చట్ట విరుద్ధమని చెప్పామని.. తమ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుంటామని కేంద్ర జలశక్తి మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. బనకచర్లపై త్వరలో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశం నిర్వహిస్తామని కేంద్రమంత్రి చెప్పారని, గోదావరిలో 1000 టీఎంసీలు, కృష్ణాలో 500 టీఎంసీలు తెలంగాణకు బ్లాంకెట్ ఎన్‌వోసి ఏపీ రాసివ్వాలని కోరామని మంత్రి మిగతావి 2లో



## నాలుగోసారి సిట్ ముందుకు
# ప్రభాకర్ రావు

- ట్యాపింగ్ సమాచారం ఆధారంగా వరుస ప్రశ్నలు

**హైదరాబాద్,జూన్ 19(పిసీడబ్ల్యూ న్యూస్):** ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు సిట్ ముందు విచారణకు హాజరయ్యారు. నాలుగోసారి ప్రభాకర్ రావును సిట్ అధికారులు ప్రశ్నిస్తున్నారు. 2023 నవంబర్ 15న 600 మంది ఫోన్లు ట్యాప్‌పై ప్రభాకర్ రావును సిట్ ఆఫీసర్లు విచారించారు. ఇప్పటి వరకు ఎవరెవరి ఫోన్లు ట్యాప్ జరిగిందనే దానిపై ప్రణీత్ రావు, తిరుపతన్న, భుజంగరావు, రాధాకిషన్‌రావు ఇచ్చిన స్టేట్‌మెంట్లపై సుదీర్ఘంగా మూడు సార్లు విచారణ జరిపి ప్రభాకర్ రావు మిగతావి 2లో

## కేబినేట్ నిర్ణయించకుండా
# పనులు చేపడతారా..?

☛సిఎం రేవంత్ రెడ్డికి ఈ విషయం తెలియదా

☛కాళేశ్వరం కూడా కేబినేట్ నిర్ణయం మేరకే జరిగింది

☛ప్రాజెక్టులు కట్టడం వేరు..అవినీతి చోటు చేసుకోవడం వేరు

☛అందుకే కాళేశ్వరం అవినీతిపై సిబిఐ విచారణను కోరుతున్నాం

☛సిఎం రేవంత్ వ్యాఖ్యలపై ఎంపి ఈటెల రాజేందర్ వ్యాఖ్య



**హైదరాబాద్,జూన్ 19(పిసీడబ్ల్యూ న్యూస్):** సుందిళ్ళ, అన్నారం, మేడిగడ్డ ప్రాజెక్టులు రీ డిజైన్ లో కేసీఆర్ చేర్చారు.. అవినీతి జరిగితే విచారణ జరపండి, విచారణ జరిగినా చర్యలు తీసుకుంటారాని నమ్మకం లేదు, అందుకే సీబీఐ విచారణ చేయాలని డిమాండ్ చేస్తునానామని బిజెపి ఎంపి ఈటెల రాజేందర్ అన్నారు. ప్రాజెక్టులు రాజకీయ పార్టీలకు ఏటిఎంలుగా మారాయని ఎంపీ ఈటల తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ స్పందించారు. ఈ సందర్భంగా కేబినెట్‌లో ఆమోదం లేకుండా ఏమి జరగదు.. ఆయన మంత్రి వర్గంలో ఉన్నవారే ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు, ఈ విషయం వారిని అడగవచ్చని సూచించారు. కేసీఆర్ మొదలు పెట్టిన ప్రాజెక్ట్ అని నేను చెప్పాను, అది ఎప్పుడు మొదలయ్యిందో తెలుసుకోవాలని పేర్కొన్నారు. అయితే, మొదట మిగతావి 2లో



## భారత్, పాక్ కాల్పుల విరమణలో
# నా జోక్యం లేదు

☛మోడీ వ్యాఖ్యలతో

ట్రంప్ యూ టర్న్

**వాషింగ్టన్,జూన్ 19(పిసీడబ్ల్యూ న్యూస్):** భారత్-పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందాన్ని కుదిర్చింది తానేనంటూ ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదేపదే పాట పాడిన ట్రంప్ నాలుక మడతేశారు. తూచ్ నేను కాదంటూ ప్రకటించారు. ట్రంప్ వ్యాఖ్యలపై స్పందించిన భారత ప్రధాని మోదీ ఈ ఒప్పందంలో అమెరికా ప్రమేయమేదీ లేదని తేల్చిచెప్పారు. ఈ క్రమంలో దీనిపై మరోసారి మాట్లాడిన ట్రంప్.. ఎట్టకేలకు వాస్తవాన్ని అంగీకరించారు. ఇందులో తన జోక్యమేమీ లేదని.. భారత్-పాక్ దేశాలే ఉద్రిక్తతలను పరిష్కరించుకున్నాయని అన్నారు. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌కు ట్రంప్ విందు ఇచ్చిన అనంతరం ఓవల్ ఆఫీసులో వీరిద్దరూ మీడియా ముందుకువచ్చారు. మిగతావి 2లో

## బేసిన్ల మీద అవగాహన
# లేకుంటే ఎలా..?

☛దేవాదుల ఏ బేసిన్ కింద ఉందో కూడా తెలీదా..?

☛బనకచర్లపై పక్కదోవ పట్టించేలా మాట్లాడుతారా..?

☛సిఎం తీరుపై మండిపడ్డ హరీష్ రావు



**హైదరాబాద్,జూన్ 19(పిసీడబ్ల్యూ న్యూస్):** ఆంధ్రా జల దోపిడీని అడ్డుకుని.. తెలంగాణ పొలాలకు నీళ్లు పారియ్యమని, అక్రమ ప్రాజెక్టును ఆపమని అడిగితే.. అది చేతగాక అడ్డుఅదుపు లేకుండా అబద్దాల ప్రవాహాన్ని నిన్న సీఎం పారించే ప్రయత్నం చేశారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. అసలు విషయం మాట్లాడకుండా.. విషయాన్ని పక్కదోవ పట్టించారు. మా ఎంపీ రవిచంద్ర బాగా ఆర్గ్యూ చేశారు. బనచకర్ల ప్రాజెక్టును ఆపేందుకు ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా సహకరిస్తుంది. దీన్ని గాంధీ భవన్‌గా, రాజకీయ వేదికగా మార్చకు. అసెంబ్లీ ఏర్పాటు చేసి ఏకగ్రీవ తీర్మానం చేయ్. అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లు అని మా ఎంపీ స్పష్టంగా చెప్తే సీఎం మాత్రం రాజకీయ వేదికగా మార్చారు అని హరీశ్‌రావు మండిపడ్డారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సెటైర్లు వేశారు. బహుషా బ్యాగుల మీద ఉన్న నాలెడ్జ్.. బేసిన్ల మీద లేదని రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు విమర్శించారు. బేసిన్ల మీద బేసిక్ నాలెడ్జ్ లేకుండా మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు మీద నిన్న రేవంత్ రెడ్డి మిగతావి 2లో

## నిధులు జమ కాకుంటే
# అధికారులను కలవండి

☛రైతులకు మంత్రి తుమ్మల సూచన



**హైదరాబాద్,19(పిసీడబ్ల్యూ న్యూస్):** రైతు భరోసా నిధులు జమకాని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హత ఉండి.. బ్యాంకు అంకౌట్లలో డబ్బులు పడని రైతులు స్థానిక వ్యవసాయ అధికారులను సంప్రదించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. మరోవైపు.. రాష్ట్రంలో కొత్తగా భూముల యాజమాన్యం పొందిన రైతులకు కూడా రైతు భరోసాకు అర్హులవుతారని ప్రభుత్వం తెలిపిన విషయం విధితమే. జూన్ 5వ తేదీ వరకు భూమి యాజమాన్య హక్కులు పొందిన రైతులు కూడా ఈ పథకానికి అర్హులుగా ప్రభుత్వం పరిగణిస్తుంది. క్రమంలో ప్రభుత్వం నిర్ణయించిన జూన్ 20వ తేదీ వరకు రైతు భరోసా పథకం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు చేసుకోవాలని భావించిన వారు సంబంధిత ఏఈవో దగ్గరకు వెళ్లి అవసరమైన డాక్యుమెంట్లు సమర్పించాల్సి ఉంటుందనీ తెలిపారు.. జూన్ 20వ తేదీ వరకు అలా అప్లయ్ చేసుకున్న వారికి మాత్రమే రైతు భరోసా సాయం మిగతావి 2లో

## మన సంస్కృతిని మన భాషలోనే అర్థం చేసుకోగలం

(మొదటి పేజీ తరువాయి)

భావనను ఊహించుకోలేమన్నారు. విదేశీ భాషలకు సంబంధించి కేంద్ర మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. ఇంగ్లీషులో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయని, అలాంటి సమాజం ఏర్పడే రోజులు ఎంతో దూరంలో లేవన్నారు. మన దేశ భాషలే మన సంస్కృతికి రత్నాలని పేర్కొన్న ఆయన.. అవి మనుగడలో లేకుంటే నిజమైన భారతీయులుగా ఉండలేమని వ్యాఖ్యానించారు. మాజీ ఐఏఎస్ అశుతోష్ అగ్నిహోత్రి రాసిన ఓ పుస్తకాన్ని ఆవిష్కరించిన సందర్భంగా అమిత్ షా ఈ విధంగా మాట్లాడారు. ఈ దేశంలో ఇంగ్లీషులో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయి. అటువంటి సమాజం ఏర్పడే రోజులు ఎంతో దూరంలో లేవు. మన దేశ భాషలే మన సంస్కృతికి మూలాలు. మన భాషలే లేకుంటే మనం నిజమైన భారతీయులుగా ఉండలేం. దేశ భాషా వారసత్వాన్ని పునరుద్ధరించే సమయం ఆసన్నమైంది. ఇందుకోసం ప్రయత్నం చేయాలని అమిత్ షా పిలుపునిచ్చారు. అయితే, ఇది ఎంత కష్టమో తనకు తెలుసని, అయినప్పటికీ ఇందులో భారత సమాజం విజయం సాధిస్తుందన్న విశ్వాసం ఉందన్నారు. మన దేశంతోపాటు ప్రపంచాన్ని కూడా మన సొంత భాషలతోనే నడిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఐఏఎస్ అగ్నిహోత్రి మాట్లాడుతూ.. కేంద్ర సర్వీసు ఉద్యోగులకు ఇచ్చే శిక్షణలో మార్పు ఎంతో అవసరమని అన్నారు.

## నాలుగోసారి సిట్ ముందుకు ప్రభాకర్ రావు

(మొదటి పేజీ తరువాయి)

స్టేట్‌మెంట్‌ను సిట్ అధికారులు రికార్డు చేశారు. నాలుగో సారి విచారణలో భాగంగా వ్యక్తిగతంగా చేసిన ట్యాపింగ్ వ్యవహారంపై విచారణ జరుపనున్నట్లు తెలుస్తోంది. ఇందులో ప్రధానంగా 2023, నవంబర్ 15న ఏకంగా 600 మంది ఫోన్లు ట్యాప్ అయ్యాయి. వీరి ఫోన్ ట్యాప్‌కు సంబంధించి కచ్చితంగా నిబంధనలకు విరుద్ధంగా నడిచిందని గుర్తించిన సిట్.. దీనిపై ప్రభాకర్ రావును ప్రశ్నిస్తున్నారు. మావోయిస్టుల సానుభూతి పరుల పేరుతో రాజకీయ నేతలు ఫోన్లు ట్యాపింగ్ జరిగినట్లు సిట్ గుర్తించింది. టెలికాం సర్వీస్ నుంచి సిట్ బృందం కీలక సమాచారాన్ని సేకరించింది. పదవీ విరమణ పొందిన తరువాత ప్రభాకర్ రావు ఓఎస్డీగా ఉన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఫోన్ లీగల్ ఇంటర్ ఇంటర్ సెప్షన్‌కు డిజిగ్నెటెడ్ అథారిటీగా నియమించడంపై సిట్ విచారణ చేస్తోంది. డిజిగ్నెటెడ్ అథారిటీ హోదాలో 7 రోజులు మాత్రమే అనుమానిత ఫోన్‌లు నిఘా పెట్టాల్సి ఉంటుంది. అయితే చట్ట విరుద్ధంగా గడువు ముగిసిన ఫోన్స్‌పై నిఘా, ట్యాపింగ్‌కు పాల్పడినట్లు సిట్ అధికారులు గుర్తించారు. ఏడు రోజులు తరువాత అనుమతి ఫోన్స్‌పై నిఘా పెట్టాలంటే రివ్యూ కమిటీ అనుమతి ఉండాల్సి ఉంది.

## నిధులు జమ కాకుంటే అధికారులను కలవండి

(మొదటి పేజీ తరువాయి)

అందుతుందని అధికారులు తెలిపారు. తెలంగాణ రైతాంగానికి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రైతు భరోసా నిధులను విడు దల చేస్తోంది. తాజాగా మరో రూ. 1189.43 కోట్లను విడుదల చేసింది. ఐదు ఎకరాల వరకు రైతు భరోసా నిధులు జమ చేసిన సర్కార్.. గురువారం నాడు మరికొంత మంది రైతుల ఖాతాల్లో నిధులు జమ చేసింది. అధికారిక సమాచారం ప్రకారం.. గురువారం 4,43,167 మంది రైతుల ఖాతాల్లోకి రైతు భరోసా నిధులు జమ చేసింది. ఇప్పటి వరకు 62.47 లక్షల మంది రైతుల ఖతాల్లో రూ. 6404.7 కోట్లను ప్రభుత్వం జమ చేసింది. ఇక భూమి పరంగా చూసుకుంటే.. 106 లక్షల ఎకరాకు పంట సహాయం అందించినట్లు ప్రభుత్వం ప్రకటించింది.

## బ్రిడ్జి గుంతలో పడ్డ కారు... ఇద్దరు మృతి

**కామారెడ్డి,జూన్ 19(పిసీడబ్ల్యూ న్యూస్):** ఎల్లారెడ్డి మండలం లోని మల్లయ్యపల్లి గ్రామ శివారులో నేషనల్ హైవే నిర్మాణంలో భాగంగా పోచారం కాలువపై నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జి గుంతలో బుధవారం రాత్రి ప్రమాదవశాత్తు కారు పడడంతో ఇద్దరు మృతి చెందారు. ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. పాపన్నపేట మండలం నర్సింగ్ రావు పల్లి తండాకు చెందిన పీరియ (38), డ్రైవర్, పీరియా (32) ప్రమాదంలో అక్కడికక్కడే మృత్యుపాలయ్యారు. సోను, వెన్ను, ప్రవీణ్ లకు తీవ్ర గాయాలయ్యాయి. వీరి ముగ్గురు పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. నర్సింగరావుపల్లి నుంచి ఒకే కుటుంబానికి చెందిన నలుగురు, డ్రైవర్‌తో కలిసిపెద్దగుట్టకు బుధవారం రాత్రి బయలుదేరారు.నేషనల్ హైవే రోడ్డు నిర్మాణంలో భాగంగా సదరు కాంట్రాక్టర్ పోచారం కాల్వపై బ్రిడ్జిలు నిర్మిస్తున్నారు. వాహనాల రాకపోకలకు కాలువలో మట్టిని పోసి దారిని చేశారు. కాగా కారు ప్రమాదవశాత్తు పైనుంచి పది ఫీట్లకు పైగా ఉన్న గుంతలో వెల్లకిలో పడింది. కారు కిందపడడంతోనే పై టాప్ ఒత్తుకపోవడంతో అక్కడికక్కడే ఇద్దరు మృతి చెందగా, తీవ్రంగా గాయపడిన ముగ్గురిని స్థానిక ప్రభుత్వాసుపత్రికి ప్రభుత్వ అంబులెన్స్‌లో తరలించారు. విషయం తెలిసిన మృతుల కుటుంబ సభ్యులు, బంధువులు ఎల్లారెడ్డి ప్రభుత్వాసుపత్రికి తరలివచ్చారు. గాయపడిన ముగ్గురికి ప్రథమ చికిత్స చేసిన అనంతరం మెరుగైన చికిత్స కోసం మెదక్ జిల్లా కేంద్రం ఆసుపత్రికి కుటుంబీకులు తరలించారు.

## మెట్రో రెండో దశకు అనుమతించండి

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ పార్టీ ఎంపీలు మల్లు రవి, రఘువీర్ రెడ్డి, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపి జితేందర్ రెడ్డి, మెట్రో ఎండీ ఎన్‌వీఎస్ రెడ్డి, కేంద్ర ప్రాయోజిత ప్రాజెక్టుల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుంటే బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్‌తో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్ భేటీ అయ్యారు. గంటపాటు వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ 2వ వార్షికోత్సవం సందర్భంగా ఆవిష్కరించే 'తెలంగాణ రైజింగ్ 2027' కార్యక్రమం వివరాలను సీఎం టోనీ బ్లెయిర్‌కు అందించారు. రైతులు, యువత, మహిళలు ఇలా అన్ని వర్గాల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి, మానవ అభివృద్ధి సూచికల మెరుగుదలకు ఇస్తున్న ప్రాధాన్యతను వివరించారు. కోర్ అర్బన్, పెరి-అర్బన్, గ్రామీణ మండలలాతో మైక్రోప్లానింగ్‌కి సంబంధించిన విషయాలను టోనీతో పంచుకున్నారు. అనంతరం టోనీ బ్లెయిర్ మాట్లాడుతూ.. అభివృద్ధి అజెండా స్థిరత్వ సూత్రాల ద్వారానే సాధించవచ్చన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీ, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ వంటి అంశాలపై టోనీ ÷-లబెయిర్ ప్రత్యేక ఆసక్తి కనబరిచారని సీఎం కార్యాలయం పేర్కొంది. తెలంగాణ రైజింగ్ విజన్ డెవలప్‌మెంట్ అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం, టోనీ ÷-లబెయిర్ ఇన్‌స్టిట్యూట్ మధ్య అవగాహన ఒప్పందం కుదిరినట్లు ప్రకటించింది.

## కేబినేట్ నిర్ణయించకుండా పనులు చేపడతారా..?

(మొదటి పేజీ తరువాయి)

పిల్లర్లు రిపేర్ చేసి నీళ్లు ఇచ్చే పని పెట్టుకోండని రాష్ట్ర ప్రభుత్వానికి ఎంపీ ఈటల రాజేందర్ సూచించారు. ప్రాజెక్టులు కట్టడం తప్పు కాదు, వాటి పేరుతో అక్రమాలు చేయడం తప్పు అన్నారు. కేబినెట్ ఆమోదం లేకుండా ఇంత పెద్ద ప్రాజెక్ట్ నిర్మాణం జరుగుతుందా అని ప్రశ్నించారు. ప్రతి నిర్ణయం కేబినెట్ రాటిఫికేషన్ జరుగుతుంది.. కాళేశ్వరం ప్రాజెక్టుకు అన్ని డాక్యుమెంట్స్ మీకు పంపిస్తాను అని చెప్పుకొచ్చారు. మీ డిపార్ట్‌మెంట్‌లో ఏ నిర్ణయం తీసుకోవాలి అనుకున్నా.. కేబినెట్ లో పెట్టండి అని కేసీఆర్ చెప్పే వారు ఇది నిజం కాదంటే నేను దేనికైనా సిద్ధం అని పేర్కొన్నారు. ప్రాజెక్టు నిర్మించడం, అవినీతి వేరువేరుగా చూడాలి.. ప్రాజెక్ట్ నిర్మించాలి కానీ వాటిని అడ్డం పెట్టుకొని సంపాదించడాన్ని మా పార్టీ వ్యతిరేకిస్తుందని బీజేపీ ఎంపీ ఈటల చెప్పారు.ఇక, తెలంగాణ ఉద్యమం నీళ్లు, నిధులు, నియామకాల కోసం సాగిందని ఈటల రాజేందర్ తెలిపారు. నేను జైళ్లకు పోయిన, నా రక్తం చిందిది, పెట్రోల్ మంటల్లో యువత కాలిపోయింది, ఫలితంగా వచ్చిన తెలంగాణలో ప్రాజెక్ట్ కట్టాలా వద్దా? అని ప్రశ్నించారు. అనేక ప్రాజెక్టులు కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే మొదలు పెట్టారు కానీ పూర్తిచేయలేదు.. జలయజ్ఞంలో భాగంగా ప్రాణహిత- చేవెళ్ల ఐదేళ్లలో పూర్తి చేసే ప్రాజెక్టేనా కదా?.. ఎందుకు పూర్తి చేయలేదన్నారు. కమిషన్ త్వరగా పూర్తి చేయాలి అవినీతి నిగ్గు తేల్చాలి.. బీజేపీ అయితే సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తుంది.. బీజేపీ ప్రాజెక్ట్స్ కట్టడానికి వ్యతిరేకం కాదు.. అధికారం అడ్డం పెట్టుకొని టెండర్లు లేకుండా పనులు పంచుకోవడం తప్పు అని ఎంపీ ఈటల పేర్కొన్నారు.

## బేసిన్ల మీద అవగాహన లేకుంటే ఎలా..?

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడిన మాటలు రాష్ట్ర ప్రజలు చూశారు. గత కొతకాలంగా బనకచర్లను అడ్డుకోండని మేం మాట్లాడితే.. బొడిగుండుకు, మోకాలికి ముడిపెట్టినట్టుగా నిన్న రేవంత్ రెడ్డి మాట్లాడారు. అసలు విషయాన్ని పక్కనపెట్టి సొల్లు వాగుడు వాగారు ముఖ్యమంత్రి. బేసిన్ల గురించి బేసిక్ నాలెడ్జ్ లేకుండా మాట్లాడారు. ఆయనకు బహుషా బ్యాగుల మీద మంచి నాలెడ్జ్ ఉన్నట్టుంది కానీ బేసిన్ల మీద నాలెడ్జ్ లేదని నిన్నటి పీపీటీతో స్పష్టమైపోయింది. పీపీటీ పెట్టి మరి రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి తమ అజ్ఞానాన్ని బయటపెట్టుకున్నారు. దీంతో రాష్ట్రం పరువు పోయింది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి కనీసం బేసిక్ నాలెడ్జ్ లేకుండా ఉంటారా..? అని రాష్ట్ర ప్రజలు నవ్వుకునే పరిస్థితి ఏర్ప డింది. సీఎం ఇంత అజ్ఞానంగా ఉంటాడా..? అని దేశం ముందు పరువు పోయే పరిస్థితి వచ్చింది. సీఎంకు, ఉత్తమ్‌కు కనీస జ్ఞానం లేకపోవడం ఈ రాష్ట్రానికి పట్టిన దౌర్భాగ్యం. రేవంత్ రెడ్డి అంతు లేనటువంటి అజ్ఞానంతో, మూర్తీభవించిన మూర్ఖత్వంతో నిన్న మాట్లాడారు. విషాదం ఏంటంటే.. దేవాదుల ఏ బేసిన్‌లో ఉందని రేవంత్ రెడ్డి అడుగుతాడు. దేవాదుల ఏ బేసిన్‌లో ఉందో తెలియదు.. బనకచర్ల ఏ బేసిన్‌లో కడుతున్నారో ఆయనకు తెలియదు. అసలు సీఎం రేవంత్ ఏం చేస్తున్నట్లు.? బనకచర్ల మీద ఏపీ ఆరు నెలల నుంచి పని చేస్తూ.. కేంద్ర ఆర్థిక మంత్రికి ఉత్తరాలు రాస్తూ.. కేంద్ర జలవనరుల శాఖ మంత్రిని కలుస్తూ ముందుకు పోతుంటే.. సీఎం అమాయకంగా బనకచర్ల ఏ బేసిన్‌లో ఉంది అని అడుగుతున్నాడు. దీని బట్టి తెలంగాణ సాగునీటి ప్రాజెక్టుల విషయంలో రేవంత్ రెడ్డికి ఉన్న చిత్తశుద్ధి ఏంటో అర్థమైపోతోంది అని హరీశ్‌రావు అన్నారు.సీఎంలాగా నేను విజ్ఞతను పొగొట్టుకునే వ్యక్తిని కాదు. రేవంత్ రెడ్డి కుసంస్కారి. సంస్కారం లేని వ్యక్తి. మాట్లాడితే సొల్లు.. ఎదుటి వారిమీద బురద జల్లడం, నోటికొచ్చినట్టు వదరుబోతు తనంతో మాట్లాడడం. మాకేమో కొన్ని ఎథిక్స్ ఉన్నాయి. క్యారెక్టర్‌తో ఉన్నాం. ఉద్యమాలు, పోరాటాల నుంచి వచ్చినోళ్లం.. నీలాగా అడ్డమైన తొక్కుళ్లు తొక్కుకుంటూ వచ్చినోళ్లం కాదు. ఈయనకు బేసిక్స్ తెలియవు.. బేసిన్స్ తెలియవు అని నేను ఉట్టిగా అనలేదు. దేవాదుల ఏ బేసిన్‌లో ఉందని సామాన్య రైతును అడిగినా, స్కూల్ పిల్లగాడిని అడిగినా.. గోదావరి మీద కట్టింద్రు అని చెప్తరు. సీఎం రేవంత్‌కు దాని మీద జ్ఞానం లేకపోవడం శోచనీయం. రేవంత్ రెడ్డి తెలుసుకోవాల్సింది ఏందంటే.. బూతులు తెలుసుకున్నంత సులువు కాదు.. బేసిన్ల గురించి తెలుసుకోవడం. బూతులు మాట్లాడినంత సులువు కాదు.. బేసిన్ల గురించి అర్థం చేసుకోవడం రేవంత్ రెడ్డి గారు. నీ చిల్లర రాజకీయాలతో నీ అజ్ఞానాన్ని బయట పెట్టుకుని రాష్ట్రం పరువు తీశావు అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు.

## బనకచర్ల ప్రాజెక్టు అంశంలో అభ్యంతరాలను వివరించాం

(మొదటి పేజీ తరువాయి)

ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. దానికి కేంద్రం ప్రభుత్వం ఆమోదం తెలపాలన్నారు. అప్పుడే తాము బనకచర్లపై ఏపీ ప్రభుత్వంతో చర్చలు జరుపుతామని స్పష్టం చేశారు. బనకచర్ల ప్రాజెక్టుకు కేంద్ర పర్యావరణ శాఖ అనుమతులు తప్పనిసరి అని, ఇప్పటి వరకు ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్‌ను కేంద్ర ప్రభుత్వానికి ఇవ్వలేదని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టులకు త్వరితగతిన ఆమోదాలు లభిస్తున్నాయని, తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన అనేక ప్రాజెక్టులు వేగవంతంగా నిర్మాణం చేయాలనుకున్నా.. ప్రాజెక్టులు అనుమతులు నెమ్మదిగా అవుతున్నాయని మంత్రి అన్నారు. అయితే తమ అభ్యంతరాలపై కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ అన్ని విధాలుగా హామీ ఇచ్చారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా మూసి పునర్జీవం కోసం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారన్నారు. తెలంగాణకు అన్యాయం జరగకుండా అన్ని విధాల చర్యలు చేపడతామని చెప్పారన్నారు. బనకచర్ల ప్రాజెక్టు అంశంలో వీలైతే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

## భారత్, పాక్ కాల్పుల విరమణలో నా జోక్యం లేదు

(మొదటి పేజీ తరువాయి)

ఈసందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ.. 'చాలా తెలివైన ఇద్దరు వ్యక్తులు యుద్ధాన్ని కొనసాగించకూడదని నిర్ణయించారు. లేదంటే ఆ పరిస్థితులు అణుయుద్ధానికి దారితీసేవే. ఆ రెండూ అణుశక్తి కలిగిన దేశాలు. అందుకే ఉద్రిక్తతలను పరిష్కరించుకున్నాయని పేర్కొన్నారు. అంతేగాక.. భారత్, పాకిస్థాన్‌తో అమెరికా వాణిజ్య ఒప్పందాలపై తాము పనిచేస్తున్నట్లు వెల్లడించారు. భారత్, పాకిస్థాన్ మధ్య గత నెలలో జరిగిన కాల్పుల విరమణ ఒప్పందంలో అమెరికా ప్రమేయమేమీ లేదని మోదీ తేల్చి చెప్పిన సంగతి తెలిసిందే. ఇది రెండు దేశాల సైన్యం చర్చలు జరిపి తీసుకున్న నిర్ణయమని, మధ్యవర్తి ఎవరూ లేరని స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని తాను స్వయంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకే ఫోన్‌లో చెప్పానని మోదీ తెలిపారు. తమ వ్యవహారాల్లో ఇతరుల జోక్యాన్ని భారత్ ఎన్నటికీ అంగీకరించబోదని స్పష్టం చేశారు. మోదీతో ఫోన్‌లో చర్చల అనంతరం కూడా ట్రంప్ తొలుత పాత పాటే పాడారు. 'మంచిది. నేను యుద్ధాన్ని ఆపా. పాకిస్థాన్‌పై నాకు ప్రేమ ఉంది. మోదీ అత్యద్భుత వ్యక్తి అని భావిస్తున్నా' అని పేర్కొన్నారు. ఆ తర్వాత 24 గంటలు గడవకముందే అమెరికా అధ్యక్షుడు దీనిపై వెనక్కి తగ్గడం గమనార్హం.

## పర్యాటక ప్రాంతంగా చర్లపల్లి చెరువు అభివృద్ధి

**● చెరువు ప్రాంతాన్ని పరిశీలించిన హైడ్రా కమిషనర్**

**హైదరాబాద్,జూన్ 19(పిసీడబ్ల్యూ న్యూస్):** చర్లపల్లి జైలు పరిధిలో ఉన్న చెరువుపై హైడ్రా ప్రత్యేక దృష్టి సారించింది. దీనిని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసే అవకాశాలపై చర్చించారు. జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ సౌమ్య మిశ్రా ఆహ్వానం మేరకు చర్లపల్లి చెరువును హైడ్రా కమిషనర్ రంగనాథ్ సందర్శించారు. జైళ్లశాఖ అధికారులతోపాటు స్థానిక రెవెన్యూ, నీటిపారుదల, జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి.. 58 ఎకరాల్లో ఉన్న చర్లపల్లి చెరువు ఆధునికీకరణపై చర్చించారు. చెరువు చుట్టూ ఉన్న ఇన్ లెట్, ఔట్ లెట్‌లు పరిశీలించి.. చెరువులో నీరు పరిశుభ్రంగా ఉండటంతో జీవవైవిధ్యానికి అవకాశం లభిస్తుందని రంగనాథ్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో చర్లపల్లి చెరువును పర్యాటకంగా, విహార కేంద్రంగా తీర్చిదిద్దడంతోపాటు చెరువు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి కట్టను మరింత బలోపేతం చేయాలని ఇరు శాఖల అధికారులు నిర్ణయించారు. చెరువు అభివృద్ధికి డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు(డీపీఆర్)ను రూపొందించాలని హైడ్రా ఇరిగేషన్ ఇంజినీరింగ్ విభాగానికి రంగనాథ్ సూచించారు. హకీంపేట నుంచి నాగిరెడ్డి కుంట, కాప్రా చెరువు, మోతుకులకుంట, బైసన్‌కుంట గొలుసుకట్టు చెరువుల ద్వారా చర్లపల్లి చెరువుకు నీరు చేరుతుంది. ఈ చెరువుకు మురుగు నీరు కలవకుండా డైవర్ట్ నాలా కూడా ఉంది. చెరువు చుట్టూ దాదాపు 3 కిలోమీటర్ల మేర నడక దారి అందుబాటులోకి వస్తుంది. చుట్టూ పాత్‌వే, మినీ పార్కులు, చెట్లు, సీటింగ్ సౌకర్యం కల్పించడంతో పాటు.. సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే స్థానికులే కాకుండా విహార కేంద్రంగా ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. చర్లపల్లి పరిశ్రమలకు చెందిన ప్రతినిధులు సామా జిక బాధ్యత (సీఎస్ఆర్) కింద నిధులు సమకూర్చడానికి సిద్ధంగా ఉన్నట్లు సౌమ్యమిశ్రా తెలిపారు.

## జిల్లా ఎస్పీ ముందు 12 మావోల లొంగుబాటు

**భద్రాద్రి కొత్తగూడెం,జూన్ 19(పిసీడబ్ల్యూ న్యూస్):** జిల్లా పోలీసులు, 81 అండ్ 141 సీఆర్పీఎఫ్ బెటాలియన్ అధికారులు ఆదివాసీ ప్రజల అభివృద్ధిసంక్షేమం కోసం నిర్వహిస్తున్న ఆపరేషన్ చేయూత సత్ఫలితాలను ఇస్తోంది. ఈ కార్యక్రమం ద్వారా లొంగిపోయిన సభ్యులకు తెలంగాణ ప్రభుత్వం, పోలీస్ శాఖ కల్పిస్తున్న సదుపాయాలను గురించి తెలుసుకొని నక్సలిజాన్ని విడనాడి ఇకపై తాము కూడా కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంతమైన జీవితం గడపాలని, నిర్ణయించుకొని వివిధ క్యాడర్లలో పనిచేస్తున్న 12 మంది నిషేధిత మావోయిస్టు పార్టీ సభ్యులు గురువారం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ఎదుట లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిశారు. జిల్లాలో ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు వీరితో కలిపి మొత్తం 294 మంది దళ సభ్యులు వివిధ హోదాల్లో డీవీసీఎంలు3, ఏసీఎంలు 17, పీఎంఎస్ 34, మిలీషియం మెంబర్లు 107, పీఆర్‌సీ మెంబర్లు 35, డీఏకేఎంఎస్, కేఏఎంఎస్ 47, సీఎన్‌ఎం మెంబర్లు 30, జీఆర్‌డీ మెంబర్లు 21 మంది జనజీవన స్రవంతిలో కలిసి తగిన పునరావాస సౌకర్యాలను పొందారు. ప్రస్తుతం సీపీఐ మావోయిస్టు సాయుధ దళాల సంచారం తెలంగాణ ఛత్తీస్‌గఢ్ రాష్ట్రా ల సరిహద్దు ప్రాంతాల్లో ఉంది. ఈ సరిహద్దు గ్రామాల ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో మావోయిస్టు దళాలకు సహకరించకూడదని, మావోయిస్టుల సమాచారం తెలిసిన్లటైతే వెంటనే దగ్గరలో ఉన్న పోలీస్‌స్టేషన్లలో కానీ లేదా జిల్లా ఉన్నతాధికారులకు కానీ తెలియజేయాలని, ఇలా ప్రజలు అందించిన సమాచారం ద్వారానే ఇటీవల ములుగు జిల్లాలో 20 మంది సాయుధ దళ సభ్యులను అరెస్టు చేయడం జరిగిందని, 12 ఆయుధాలను కూడా జప్తు చేశారన్నారు. లొంగిపోయిన వారిలో మడకం రమ అలియాస్ మడా అలియాస్ రఘు, మడకం భీమ అలియాస్ శ్రీకాంత్, పున్నం కవిత, ఓయం లక్క అలియాస్ దినేష్, తాటి భీమ, పొడియం దేవి అలియాస్ చిలుక, ముచాకి మాసా అలియాస్ సుధీర్, సోడి హుంగి, కోడి దేవ, మడకం కోసా, మడవి పాండు, సోడి ఊర ఉన్నారు.

## ఎల్‌బి స్టేడియంలో నేడు యోగా

**● ఏర్పాట్లను పరిశీలించిన కిషన్ రెడ్డి**

**హైదరాబాద్,19(పిసీడబ్ల్యూ న్యూస్):** అంతర్జాతీయ యోగా దినోత్సవం-2025ను పురస్కరించుకుని ఎల్బీ స్టేడియంలో ఉక్కు , బొగ్గు, గనుల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 5:30 గంటలకు ప్రారంభమయ్యే 24 గంటల కౌంట్‌డౌన్ వేడుకలకు భారీ ఏర్పాట్లు సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎల్బీ స్టేడియంలో జరుగుతున్న ఏర్పాట్లను కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వహణ, భద్రత, సదుపాయాలు, వేదిక ఏర్పాట్లపై అవసరమైన సూచనలు చేశారు. 21వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా ఘనంగా యోగ దినోత్సవ వేడుకలు జరగబోతున్నాయని తెలిపారు. భారత ప్రభుత్వం తరపున, రాష్ట్ర ప్రభుత్వాల తరఫున దేశంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నాం.. విశాఖపట్నం వేదికగా యోగా కార్యక్రమాల్లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పాల్గొంటారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. అయితే, 24 గంటల కౌన్ డౌన్ పేరుతో శుక్రవారం ఉదయం యోగ పండుగ నిర్వహిస్తున్నామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, మాజీ ఉప రాష్ట్ర పతి వెంకయ్య నాయుడు, కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కేంద్ర ప్రభుత్వ అధికారులు, ప్రముఖులు, సినీ హీరోలు, సినీ తారలు, యోగ గురువులు పాల్గొం టారని చెప్పుకొచ్చారు. మైదానంలోయోగా ఎగ్జిబిషన్ ఉంటుంది.. ఉదయం 5:30 నుంచి 7:30 గంటల వరకు యోగా కార్యక్రమం ఉంటుంది.. నగర ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యాక్రమంలో పాల్గొ నాలని కోరారు. మన దైనందిన జీవితంలో యోగా చాలా ముఖ్యమైంది అని కిషన్ రెడ్డి వెల్లడించారు.



# పెద్ద చెరువు శిఖం భూములకు శాశ్వతంగా ట్రెంచ్ ఏర్పాటు చేయాలి..

**● సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నాగేశ్వరరావు**



**గార్ల,జూన్ 19(పిసీడబ్ల్యూ న్యూస్):** మండలంలో సీతంపేట సమీపంలో ఉన్న గార్ల పెద్ద చెరువులో శిఖం భూములు కబ్జాకు గురి కాకుండ శాశ్వతంగా ట్రెంచ్ ఏర్పాటు చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నున్నా నాగేశ్వరావు అన్నారు.మండల కేంద్రం లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాగేశ్వరావు మాట్లాడుతూ 766 సర్వే నెంబరు లో ఉన్న వందలాది ఎకరాల భూమిని కొందరు కబ్జా దారులు ఆక్రమించుకుని నిబంధనలకు విరుద్ధంగా బావులు తీసి,విద్యుత్ మోటార్ లు ఏర్పాటు చేసుకొని చెరువు నీటిని వాడుకోవడం వలన ఆయకట్టు రైతుల భూములకు సాగునీరు అందని దుస్థితి దాపురించిందని ఉన్నతాధికారుల కు ఎన్ని సార్లు మొరపెట్టుకున్న నామ మాత్రపు సర్వే లు చేసి చేతులు దులుపుకుంటున్నారని అందోళన వ్యక్తం చేశారు. స్దానిక ఎంపి బలరాం నాయక్,ఎమ్మెల్యే కోరం కనకయ్య లు ప్రత్యేక చొరవ తీసుకుని శిఖం భూములను కబ్జా నుండి కాపాడి, ఆయకట్టు రైతులకు సాగునీరు అందించాలని కోరారు.ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల సత్యవతి, రైతులు జి.వీరభద్రం, ఎ.శ్రీను ఉన్నారు

# స్థానిక ఎమ్మెల్యేకు పలు సమస్యలపై వినతి పత్రం ఇచ్చిన సిపిఐ ఎంఎల్ నాయకులు...

**● గుమ్మడి వెంకన్న మండల కార్యదర్శి..**

**● సిపిఐ ఎంఎల్ మాస్ ల్యాండ్ ప్రజా పంథా...**



**రామగుండం,జూన్19(పీసీడబ్ల్యూ న్యూస్):** గురువారం రోజునస్థానిక అంతర్గాం మండల కేంద్రంలో ప్రజా పాలన ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఠాకూర్ మక్కన్ సింగ్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మండలంలో ఉన్న ప్రధాన సమస్యలు పరిష్కరించాలని కోరడం జరిగింది. ముఖ్యంగా, కెసిఆర్ ప్రభుత్వం వితంతు మహిళలకు పింఛన్ ఇవ్వలేదు వారికి వెంటనే మంజూరు చేయాలని కోరుతున్నాము మంచిర్యాల నుండి అంతర్గాం వరకు బ్రిడ్జిని కూడా నిర్మించడం కోసం కృషి చేయాలని కోరుతున్నాము. అంతర్గాం మండల కేంద్రంలో ఉన్న డబల్ బెడ్ రూమ్ లను వెంటనే అర్హత కలిగిన వారికి ఇవ్వాలని కోరుతున్నాం,పెద్దంపేట గేట్ వద్ద నిర్మించాలని కోరుతున్నాం, ఐటిఐ గురుకుల కళాశాల నుండి రైల్వే స్టేషన్ పోయే దారిలో రోడ్డు నిర్మాణం చేయాలని కోరుతున్నాం.అంతర్గాం మండల కేంద్రంలో లైబ్రరీ పెట్టాలనుకుంటున్నాం,రైతులకు కల్తీ విత్తనాలు కల్తీ ఎరువులు లేకుంట నియంత్రించాలని కోరుతున్నాం. బెల్ట్ షాపులను నియంత్రించాలని కోరుతున్నాం ఎల్లంపల్లి ప్రాజెక్టు కేంద్రాన్ని పర్యటన కేంద్రంగా తీర్చిదిద్దాలని కోరుతున్నాం పూర్తిస్థాయిలో రోడ్డు నిర్మాణం చేయాలని మనవి పార్కు వివిధ సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నాం అంతర్గా మండలంలో వివిధ గ్రామాలలో 50 సంవత్సరాల నుండి దళిత కుటుంబాలు భూమిని సాగు చేసుకుంటూ బతుకుతున్నారు. వారికి ఎలాంటి అక్కుపత్రాలు లేవు వారికి పట్టాలిచ్చి ఆదుకోవాలని కోరుతున్నాం.ఈ వినతి పత్రం కార్యక్రమంలోజూపాక శ్రీనివాస్ సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి జిల్లా నాయకులు గుమ్మడి వెంకన్న ఆడెపు శంకర్ పెండ్యాల రమేష్ కట్ట తేజేశ్వర్లు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**● జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు రూ. 10 వేల విలువగల స్పోర్ట్స్ కిట్ అందజేత ● అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సీసాల ప్రదీప్ యాదవ్ ఆధ్వర్యంలో..**





**హనుమకొండ, జూన్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):** ఏఐసీసీ అధినేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సీసాల ప్రదీప్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం ఏఐసీసీ నాయకుడు రాహుల్ గాంధీ జన్మదినం పురస్కరించుకొని, ఘన్‌పూర్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ విద్యార్థి నాయకులతో కలిసి, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సిసాల ప్రదీప్ యాదవ్ రాంపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు రూ. 10వేల విలువగల స్పోర్ట్స్ కిట్ ను అందజేశారు. ఈ కార్య క్రమం లో అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సాంద్రా సందీప్,ధర్మసాగర్ మండల ఓబీసీ ఉపాధ్యక్షుడు తొట్టె నరేందర్, రాంపూర్ గ్రామ ఉపాధ్యక్షుడు పవన్,గ్రామ యూత్ అధ్యక్షుడు ప్రణీత్ విలేజ్ సీనియర్ నాయకుడు ప్రభాకర్,విలేజ్ యూత్ ఉపాధ్యక్షుడు రాజేష్, యాకూబ్ తధితరులు ఫాల్గొన్నరు.

# సిసి రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి







**హనుమకొండ, జూన్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** వేలేరు మండలం పీచర గ్రామంలో 50లక్షల ఈజీఎస్ నిధులతో నిర్మించిన సిసి రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించి సిసి రోడ్డును ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నాని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ రాజకీయాలకు అతీతంగా సహకరించాలని కోరారు. పీచర గ్రామానికి త్వరలోనే మరో 50లక్షల రోడ్డు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కచ్చితంగా అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చే బాధ్యత నాదని స్పష్టం చేశారు. త్వరలోనే మరో 25ఇందిరమ్మ ఇల్లు మంజూరు ఇస్తానని హామీ ఇచ్చారు. పీచర గ్రామానికి మల్లన్న గండి ఎత్తిపోతల ద్వారా వచ్చే యాసంగి నాటికీ సాగు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ డీఈ, తహసీల్దార్, ఎంపీడివో, ఏఈ, ఇతర అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు..

**● రాజ్యాంగ పరిరక్షకుడు రాహుల్ గాంధీ: కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్**





**హుజురాబాద్,జూన్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** హుజురాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా జన్మదిన వేడుకలు. ఘనంగా నిర్వహించారు.దేశంలోని సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తూ,ప్రజల పక్షాన నిలబడుతున్న ఏకైక నాయకుడు రాహుల్ గాంధీ అని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.ఏఐసీసీ అగ్ర నాయకుడు,ఎంపీ రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి,కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు.అనంతరం వారు మాట్లాడుతూ భారత్ జోడో న్యాయ్ యాత్ర ద్వారా అందరికీ చేరువై అన్ని వర్గాల సమస్యలను తెలుసుకొని తెలంగాణలో కులగణన ద్వారా అన్ని వర్గాలకు న్యాయం చేశారని అన్నారు.రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు మరిన్ని జరుపుకోవాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ పట్టణ,మండల అధ్యక్షులు,మార్కెట్ కమిటీ చైర్మన్,డైరెక్టర్లు,యువజన విభాగం,మహిళా అధ్యక్షురాలు,యువజన కాంగ్రెస్,ఎస్సీ ఎస్టీ మైనారిటీ సేవాదళ్ అనుబంధ సంఘాల అధ్యక్షులు,నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు..

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**● యువజన కాంగ్రెస్ నేత గోవిందు శ్వేత ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు**

**హనుమకొండ,జూన్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** పార్లమెంట్ ప్రధాన ప్రతిపక్ష నేత,ఎంపీ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను గురువారం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవిందు శ్వేత ఆధ్వర్యంలో నిర్వహించిన రక్త దానం శిబిరాన్ని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర మీడియా,కమ్యూనికేషన్ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి ప్రారంభించారు.తలసేమియా వ్యాధితో బాధపడుతున్న వారికి రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన గోవిందు శ్వేత ని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అభినందించారు. అనంతరం ప్రధానం చేసిన దాతలకు ఎమ్మెల్యే సర్టిఫికేట్స్ అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. స్వతంత్ర దేశం నుంచి నేటి వరకు ఈ దేశం కోసం ప్రాణత్యాగాలు చేస్తున్న ఏకైక కుటుంబమని,రాహుల్ గాంధీ అట్టడుగు వర్గాలకు అండగా నిలిచేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు చేపట్టిన రాష్ట్రాల్లో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన రేషన్ కార్డులు,ఆరోగ్యశ్రీ,ఫీజు రీయింబర్స్ మెంట్ లాంటి ఎన్నో పథకాలతో నేడు పేద, మధ్యతరగతి ప్రజలకు మేలు జరుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవిందు శ్వేత, ఏఐసీసీ సభ్యులు డా. పులి అనిల్ కుమార్, కార్పొరేటర్లు తోట వెంకన్న, జక్కుల రవీందర్ యాదవ్, మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు






# రైల్వే అధికారి సంతోష్‌ను కలిసిన 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ-రజాలి

**హనుమకొండ, జూన్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** రైల్వే అధికారి ఏఎన్ సంతోష్ రాజు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా.., కాంగ్రెస్ పార్టీ నాయకులు విప్ప శ్రీకాంత్ మైనార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బబ్లు ఎండి ముస్తాక్ ఆల్గోస్ శ్రీనివాస్ రావు తో కలిసి 63వ డివిజన్ కార్పొరేటర్ విజయ్ శ్రీ సయ్యద్ రజాలి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డివిజన్ సమస్యలను వివరించారు. కార్పొరేటర్ వెంట పార్టీ నాయకులు, డివిజన్ నేతలు పాల్గొన్నారు.

# భూ భారతి గడువును జులై 15 వరకు పొడిగించాలి



**చిట్యాల, జూన్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య తెలుగు దేశం పార్టీ రాష్ట్ర నాయకుడు దూడపాక సాంబయ్య లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి గడువును జులై 15 వరకు పొడిగించాలని, సామాన్య ప్రజలు మరియు రైతులు భూ భారతి లో తమ భూములను ఉచితంగా పట్టాలు చేసుకోవడానికి ధరఖాస్తులు చేసుకుంటున్నారని , సమయం సరిపోక చాలా మంది రైతులు ఇంకా దరఖస్తులు చేయని వారు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు గడువు జూన్ 15 వరకు పెంచాలని అన్నారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం. మండల కోశాధికారి కనకం తిరుపతి. తెలుగు దేశం రాష్ట్ర నాయకుడు దూడపాక సాంబయ్య.తదితరులు పాల్గొన్నారు

# బెస్ట్ ఆవైలబుల్ పాఠశాలగా ఎంపికైన నరేంద్ర విద్యాలయం




**గంగాధర జూన్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి గంగాధర మండలం లక్ష్మిదేవి పల్లిలోని నరేంద్ర విద్యాలయం హై స్కూల్ కరీంనగర్ జిల్లాలో బెస్ట్ అవైలబుల్ పాఠశాలగా ఎంపికైనట్లు పాఠశాల యాజమాన్యం గంగాధర రాజేశం,గుజ్జుల గోపాల్ రెడ్డి తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరానికి షెడ్యూల్ కులాల కు చెందిన విద్యార్థులు ఇదివరకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు 1వ తరగతిలో అడ్మిషన్ తీసుకోవడానికి నరేంద్ర విద్యాలయం పాఠశాల ఎంపిక చేసుకుంటే ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యను అందించబడుతుందని తెలిపారు. నాన్ రెసిడెన్సీ యల్ పాఠశాలగా అనుమతులు తీసుకున్నట్లు పేర్కొన్నారు. మండలంలో బెస్ట్ అవైలైబుల్ పాఠశాలగా ఎంపికైనందుకు మండల విద్యాధికారి ప్రభాకర్ రావు ప్రత్యేకంగా అభినందించారు.

# మంథనిలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**మంథని:జూన్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** మంథని పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర ఐటీ,పరిశ్రమలు శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ రాయబెరి ఎంపీ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను మంథని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాదుల శ్రీకాంత్,పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెంటరి రాజు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి భారీగా బాణసంచాలు పేల్చారు.భారత ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం అన్నివేళలా ప్రజల వైపు నిలిచే నాయకుడు రాహుల్ గాంధీ అని నియంతృత్వాన్ని నిలదీస్తూ బిజెపి పాలనలోని లోటుపాట్లను అడుగడుగున ప్రశ్నిస్తూ నిజాయితీతో నిస్వార్థంగా ప్రజాక్షేత్రంలో నిరంతరం పోరాడుతున్న ప్రజానాయకుడు,అత్యంత ధైర్యవంతుడైన నాయకుడు తదుపరి ప్రధానమంత్రి రాహుల్ గాంధీ అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల, పట్టణ,యూత్ కాంగ్రెస్,సినీయర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా గ్రామ పంచాయితికి రెండు ఫ్యాన్లు బహూకరణ..

**- మాచర్ల మల్సూర్**

**సీరోలు జూన్ 19(పి.సి.డబ్ల్యూ న్యూస్):** మండలం కొత్తూరు (సి ) గ్రామం లో తమ తల్లిదండ్రులైన మాచర్ల బచ్చమ్మ రామయ్యల జ్ఞాపకార్థంగా వారి కుమారుడు మాచర్ల మల్సూరు గ్రామ పంచాయితీ కార్యాలయం కు రెండు ఫ్యాన్ లు బహూకరించారు.దీంతో మల్సూరు ను పలువురు అభినందించారు..ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అశోక్.ఇందిరమ్మ కమిటీ సభ్యులు మలిశెట్టి వేణు.సూడి ఉపేందర్ రెడ్డి.చిప్పరపల్లి వెంకన్న.కొంపెల్లి పూలమ్మ మల్లయ్య.కాంగ్రెస్ పార్టీ నాయకులు పగడాల క్రిష్ణా రెడ్డి.దయ్యాల బాబు.చిట్టూరి లక్ష్మి నారాయణ.మలిశెట్టి సంపత్.మిర్యాల ఎల్లయ్య.పంచాయతి సిబ్బంది మాచర్ల వెంకన్న .సైదులు వెంకటమ్మ పాల్గొన్నారు.

## గుడుంబా తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

**- ఆటో సీజ్ చేసిన ఎక్సైజ్ అధికారులు**



**పరకాల, జూన్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఆత్మకూరు మండలం కటాక్షపూర్ వద్ద రూట్ వాచ్ నిర్వహిస్తున్న క్రమంలో నందిగామ రేలకుంట నుండి ఆత్మకూరు మండలం లోనికి ఆటో లో గుడుంబా రవాణా చేస్తున్న భూక్యా సుజాత, భూక్యా జగన్ అనే ఇద్దరిని అరెస్ట్ చేసి ఆటో, (15) లీటర్ల గుడుంబా స్వాధీనం జరిగిందని ఎక్సైజ్ ఎస్ఐ సులోచన తెలిపారు. ఈ రూట్ వాచ్ లో కాన్స్టేబుల్స్ శ్రీనివాస్, విజయ్ కుమార్, దిలీప్ పాల్గొన్నారు.

## దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ప్రధానమంత్రి మోడీ

**చిట్యాల, జూన్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండలంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో విజయ సంకల్ప సభ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏడు నూతల నిశీధర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 11 సంవత్సరాల కాలంగా మన దేశాన్ని ఎన్నో విధాలుగా అభివృద్ధి చేస్తూ పేద మధ్య తరగతి అనే భేదాలు లేకుండా ప్రపంచంలోనే భారతదేశాన్ని అనేక సంక్షేమ పథకాలతోని ముందు నిలిపిన ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అని అన్నారుఅనంతరం బిజెపి మాజీ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు వికసిత్ భారత్ జిల్లా కన్వీనర్ జన్నే మొగిలి గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి అనేక రకాలుగా నిధులు ఇస్తూ అభివృద్ధిలో కీలక పాత్ర వహిస్తున్నటువంటి కేంద్ర ప్రభుత్వానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారుఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మైదం శ్రీకాంత్.బిజెపి సీనియర్ నాయకులు సుద్దాల వెంకటరాజ వీరు ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షుడు తీగల జగ్గయ్య bjym జిల్లా అధ్యక్షులు సయ్యద్ గాలి ఫ్. గుండ సురేష్ .మండల నాయకులు వివిధ మోర్చల అధ్యక్షులు ఉపాధ్యక్షులు శక్తి కేంద్రా ఇన్చార్జి లు భూత అధ్యక్షులు సుదగాని శ్రీనివాస్ గొప్పగాని సామి శ్రీ పెల్లి అనిల్ చిన్న వేనీ సంపత్ కుసుంబ సుందర్ అనుప మహేష్ కింసారపు ప్రభాకర్ అశోక్ చారి సారంగపాణి మార్తా అశోక్ గొపగాని రాజు మాదారపు రాజు తొట్ల మహేష్ తీగల వంశీ శివ నీలి సుధాకర్ రెడ్డి వెంకటేశ్వర్లు వీరస్వామి మహేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఒకే శాఖ ఒకే వేతన విధానం అమలు చేయండి..


- రాష్ట్ర అర్చక ఉద్యోగ జేఏసీ కన్వీనర్ డి వి‌ఆర్ శర్మ..
- 577 జీఓకు తూట్లు పొడుస్తున్నారు
- రెండు నెలలుగా వేతనాలు రాక అలమటిస్తున్న అర్చక ఉద్యోగులు



**కురవి జూన్ 19(పి.సి.డబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర దేవాదాయ శాఖలో పనిచేసే అర్చక ఉద్యోగులు రెండు నెలలుగా వేతనాలు రాక అర్ధాకలి, అప్పుల బాధతో ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్ర అర్చక ఉద్యోగ జేఏసీ కన్వీనర్ డివిఆర్ శర్మ అన్నారు. మహబూబాద్ జిల్లాలోని కురవి శ్రీవీరభద్రస్వామి పుణ్యక్షేత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు అక్కడి ఆలయ అర్చక ఉద్యోగులతో కాసేపు ముచ్చటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కురవి శ్రీవీరభద్రస్వామివారి దేవాలయ అర్చకులు రెడ్యాల శ్రీనివాస్ శర్మ, పెనుగొండ అనిల్ శర్మ, దూసకంటి విజయ్ శర్మ, అభిలాష్ శర్మ, రమేష్, వేదపండితులు బాలకృష్ణశర్మ, శ్రీకాంతాచార్యులు సిబ్బంది జగన్ తదితరులు పాల్గొన్నారు.

## 132/33 కేవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి





**హనుమకొండ, జూన్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):** వేలేరు మండలం పీచర గ్రామ పరిధిలోని 132/33 కేవి సబ్ స్టేషన్ నిర్మాణ పనుల పురోగతిని సంబంధిత శాఖ అధికారులతో కలిసి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 132/33 కేవి సబ్ స్టేషన్ నిర్మాణం తుది దశకు చేరుకుందని అన్నారు. సబ్ స్టేషన్ నిర్మాణం ఆగస్టు 15నాటికీ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రూ. 23కోట్ల 76లక్షల వ్యయంతో ఈ సబ్ స్టేషన్ నిర్మాణం ద్వారా వేలేరు, పీచర, నారాయణగిరి, మల్కాపూర్, మల్లికుదర్లతో పాటు కొత్తగా మంజూరు అయిన లింగంపల్లి, కొండాపూర్ సబ్ స్టేషన్లకు మెరుగైన విద్యుత్ సరఫరా జరుగుతుందని తెలిపారు. ఈ సబ్ స్టేషన్ల పరిధిలో ఇక లో ఓల్టేజ్ సమస్య ఉండదని అన్నారు. ఇక్కడే 220/132 కేవి సబ్ స్టేషన్ నిర్మాణం చేపట్టడానికి త్వరలోనే మంజూరు తీసుకువస్తానని వెల్లడించారు. త్వరలోనే 132/33 కేవి సబ్ స్టేషన్ ప్రారంభోత్సవం 220/132 కేవి సబ్ స్టేషన్ శంకుస్థాపన కార్యక్రమాన్ని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కతో చేయించేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాంత రైతులకు, ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు అవకాశం ఉంటుందని, ఇందుకోసం అవసరమైతే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి 220/132 కేవి సబ్ స్టేషన్ నిర్మాణానికి మంజూరు తీసుకువస్తానని హామీ ఇచ్చారు. అలాగే విద్యుత్ సబ్ డివిజన్ కార్యాలయాన్ని నారాయణగిరి నుండి వేలేరుకు మార్చే ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, తహసీల్దార్, ఎంపీడివో, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పాలనతోనే గ్రామాల్లో అభివృద్ధి: బీజేపీ జిల్లా కార్యదర్శి బింగి కరుణాకర్




**కరీంనగర్ జిల్లా ప్రతినిధి 19జూన్(పీసీడబ్ల్యూ న్యూస్):** బీజేపీ పరిపాలన తోనే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యమని బీజేపీ కరీంనగర్ జిల్లా కార్యదర్శి,మాజీ సర్పంచ్ బింగి కరుణాకర్ పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వం లో 11 ఏళ్ల పరిపాలనలో భాగంగా జిల్లా పార్టీ ఆదేశాల మేరకు మండల పార్టీ ఆధ్వర్యంలో నేదునూర్ గ్రామంలో సంకల్ప సభ కార్యక్రమం ఏర్పాటు చేసారు. ముఖ్య అతిధిగా హాజరైన కరుణాకర్ మాట్లాడుతూ కేంద్రం ఇస్తున్న నిధులతోనే గ్రామ పంచాయతీ లల్లో అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలతో ప్రజలకు ఎటువంటి లాభం జరగటం లేదని ఆరోపించారు.ఇండ్ల మంజూరులో, రేషన్ కార్డు మంజూరులో కాంగ్రెస్ ప్రభుత్వం వివక్ష చూపిస్తుందని అన్నారు. ప్రతీ గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేస్తున్నప్పటికి గత ప్రభుత్వం తో పాటుగా ఇప్పటి ప్రభుత్వం సహకారం అందివ్వడం లేదని ఆరోపించారు.గ్రామం లో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ కు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతీ ఒక్కరు భాద్యతాయితంగా ఒక చెట్టు నాటి కాపాడాలని కోరారు.రేణికుంట నుండి వచ్చునూర్ మీదుగా ఆర్ టి సి బస్ నడిపించి నాలుగైదు గ్రామాల ప్రజలకు బస్ సౌకర్యం కలిగించాలని స్థానిక బీజేపీ నాయకులు కోరెపు లక్ష్మణ్, కరివేద లక్ష్మరెడ్డి,వర్ణ దేవేందర్ రెడ్డి ల అభ్యర్థన మేరకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కు విన్నవించాలని మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి ని కోరారు.రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్,చింతం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, జిల్లా,మండల పదాధికారులు, వివిధ గ్రామాల బూత్ కార్యకర్తలు, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.





## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు





**హనుమకొండ, జూన్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** జాతీయ యువజన అధ్యక్షులు ఉదయ్ బాను చిబ్ అధ్యక్షతన తెలంగాణ రాష్ట యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆదేశాల ల మేరకు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాయ్ బలేరి నియోజకవర్గ ఎంపీ , పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ 55 వ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గురువారం వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కే ఆర్ దిలీప్ రాజ్ ఆదేశాల మేరకు జిల్లా నాయకులు హరీష్ రెడ్డి సహకారంతో కాజీపేట మండలం లో నీ మడికొండ, తరలపెల్లి, కుమ్మరిగూడెం లోని ప్రభుత్వ పాఠశాలలో నోట్ పుస్తకల ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో వర్ధన్నపేట యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బస్కే ప్రణయ్ కాజీపేట్ మండల ఉపాధ్యక్షులు భోగి కృష్ణ,దాసరి కార్తీక్, 45డివిజన్ అధ్యక్షులు సట్ల సదానందం గౌడ్ 64 డివిజన్ అధ్యక్షులు. కుర్ల మోహన్ కార్యదర్శులు,నియోజక వర్గ,మండల,డివిజన్,గ్రామ సీనియర్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు సహకారంతో నోట్ బుక్స్ పంపిణీ చేశారు.

## అర్హులైన వారందరు ఆయుష్మాన్ భారత్ కార్డులను తీసుకోవాలి....

- బీజేపీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారి



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి 19జూన్(పీసిడబ్ల్యూ న్యూస్):** భారత ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వం లోని కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కార్డులను తీసుకోవాలని అర్హులైన వారందరూ తీసుకోవాలని తిమ్మాపూర్ మండల బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి పేర్కొన్నారు.తిమ్మాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆధ్వర్యంలో రామక్రిష్ణకాలనీ లో ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కార్డుల నమోదు ప్రక్రియ కొనసాగుతుంది.ఈ సందర్భంగా గురువారం గ్రామస్తులు కొందరు కార్డులను పొందారు. మండలంలోని ప్రతీ గ్రామంలో వైద్య,ఆరోగ్య సిబ్బంది ఫోన్ ల ద్వారా అర్హులైన వారి వివరాలను నమోదు చేస్తున్నారని కావున వ్యక్తిగతంగా వెళ్లి, ఆధార్ కార్డు లను తీసుకెళ్లి ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కార్డు లను తీసుకోవాలని జగదీశ్వరాచారి కోరారు. కార్డుల ద్వారా వ్యక్తుల యొక్క ఆరోగ్య వివరాలను డిజిటలైజ్ చేయడం వల్ల దీర్ఘకాలిక అనారోగ్య విషయాల్లో మెరుగైన చికిత్స కు తోడ్పాటుతో పాటుగా, పలు రకాల ప్రయోజనాలుంటాయాని హెల్త్ అసిస్టెంట్ ఏ సంపత్ తెలిపారు. ఏఎన్ఎం రాణి, ఆశా కార్యకర్తలు, అలువాల స్వరూప, మమత, గ్రామస్తులు సిరికొండ వెంకట్ రావు, అనగోన శ్రీనివాస్, తుర్పాటి అజయ్, రేగూరి సుగుణాకర్, ఇనుకొండ నరేష్, పండుగ శ్రీనివాస్, వీరేశం తదితరులు కార్డులను పొందినవారిలో ఉన్నారు.

## 20 లక్షలతో డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన సుడా చైర్మన్...

**కరీంనగర్,జూన్19(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడ్ గ్రామం స్టేజి వద్ద వర్షాలు పడ్డప్పుడు వరద నీళ్లు షాపులకు ఇండ్లకు వచ్చి చేరి ఇబ్బందులు పడుతున్నందున స్థానిక నాయకులు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి వెంటనే స్పందించి శాశ్వత పరిష్కారం కోసం 20 లక్షలు సుడా నిధులతో డ్రైనేజీ నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కరించడానికే ఈ ప్రభుత్వం పనిచేస్తుందని అభివృద్ధి సంక్షేమం రెండింటిని సమదృష్టితో చూస్తూ ముందుకు వెళ్తున్నామని అన్నారు. స్థానిక నాయకులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ముంపు వల్ల ఇబ్బందులు పడుతున్నామని సమస్య పరిష్కారానికి నిధులు కేటాయించినందుకు సుడా చైర్మన్ నరేందర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిని తిరుపతి, గ్రామశాఖ అధ్యక్షులు బుర్ర హరీష్ గౌడ్, మాజీ సర్పంచ్ గాజుల అంజయ్య, మాజీ ఉపసర్పంచ్ సుంకిసాల సంపత్ రావు,జగ్గని కనకయ్య, బుర్ర గంగయ్య, గాజుల క్రాంతి, గాదె శివరామ్, బెజ్జంకి శేఖర్,అనుముల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# కిట్స్ వరంగల్ ఈఈఈ విభాగపు అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న ముచ్చర్ల నరసింహారావుకి డాక్టరేట్



**హసన్‌పర్తి, జూన్ 19(పిసిడబ్ల్యు న్యూస్):** వరంగల్ లోని కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్ (కిట్స్‌డబ్ల్యూ) లోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ (ఈఈఈ) విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న ముచ్చర్ల నరసింహారావు కు పంజాబ్ రాష్ట్ర జలంధర్ యొక్క ఫగ్వారాలోని లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ (యల్ పి యు -పంజాబ్ ) పీహెచ్‌డీ డిగ్రీని ప్రదానం చేసినది అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి తెలిపారు. గురువారం విడుదల చేసిన ప్రెస్ నోట్‌లో, కిట్స్ వరంగల్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి మాట్లాడుతూ, ఎం నరసింహారావు తన పిహెచ్‌డి థీసిస్‌ను "ఫాల్ట్ టాలరెంట్ మల్టీలెవల్ ఇన్వర్టర్స్ ఫర్ సోలార్ వాటర్ పంపింగ్ అప్లికేషన్స్ " అనే తన పిహెచ్‌డి థీసిస్‌ను సమర్పించారని హైలైట్ చేశారు. ఆయన యల్ పి యూనివర్సిటీ లోని స్కూల్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, అసోసియేట్ ప్రొఫెసర్, డాక్టర్ ఎన్. కార్తీక్ మరియు కిట్స్ వరంగల్ లోని ఈఈఈ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్, డాక్టర్ ఎ మధుకర్ రావుల సంయుక్త పర్యవేక్షణలో తన పరిశోధన విజయ వంతంగా పూర్తి చేశారు అని తెలిపారు."భవిష్యత్ తరాల అవసరాలను తీర్చడానికి ఈ మల్టీలెవల్ ఇన్వర్టర్లు నమ్మకమైన సౌర నీటి పంపింగ్ వ్యవస్థలకు కీలకమైనవి. ప్రస్తుత పరిశోధన భాగం ఫాల్ట్ టాలరెంట్ లతో కూడా నిరంతర ఆపరేషన్‌ను నిర్ధారించడం ద్వారా బలమైన పరిష్కారంపై దృష్టి సారించింది. ఈ ఇన్వర్టర్లు సాంకేతిక లోపాల ప్రభావాన్ని తగ్గించడానికి రూపొందించబడ్డాయి. ఇది ఆధునిక వ్యవస్థ కార్యాచరణను నిర్వహించడానికి మరియు డౌన్ సమయాన్ని తగ్గించడానికి అనుమతిస్తుంది అని ప్రిన్సిపాల్ కొనసాగించారు, "ప్రసిద్ధ జాతీయ మరియు అంతర్జాతీయ పత్రికలలో సాంకేతిక పరిశోధన పత్రాలను కూడా ప్రచురించారు" అని సగర్వంగా తెలుపుతూ ముగించారు. ఈ సందర్భంగా కిట్స్ కళాశాల యాజమాన్యం, ఫార్మర్ రాజ్య సభ ఎం.పి.కిట్స్ వరంగల్ చైర్మన్, కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు, కోశాధికారి పి. నారాయణ రెడ్డి అండ్ హుస్నాబాద్ ఎమ్మెల్యే, కిట్స్ అదనపు కార్యదర్శి వొడితల సతీష్ కుమార్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి ఫాల్ట్ టాలరెంట్ మల్టీలెవల్ ఇన్వర్టర్స్ ప్రస్తుత పరిశోధన రంగంలో మరింత అన్వయించ దగిన సమాజానికి అవసరమైన పరిశోధనలు చేసినందుకు ఎం నరసింహారావు నీ శుభాకాంక్షలతో అభినందించారు. ఈ కార్యక్రమంలో కిట్స్ వరంగల్, రిజిస్ట్రార్, ప్రొఫెసర్ ఎం. కోమల్ రెడ్డి, డీన్ అకడమిక్ అఫైర్స్, ప్రొఫెసర్ , అసోసియేట్ ప్రొఫెసర్, ఈఈఈ హెడ్, డా. జి. రాజేందర్, అందరూ డీన్లు, అన్ని హెడ్స్, అధ్యాపకులు, సిబ్బంది మరియు కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ పి. ఆర్.ఓ. డాక్టర్ డి. ప్రభాకరా చారి, లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్శిటీ ద్వారా పిహెచ్‌డి నీ పొందడం పట్ల ఆయనను అభినందించి శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు పంచుకున్నారు.

# క్షయ వ్యాధిని గుర్తించడంపై అవగాహన కల్పించాలి.!

● జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు



**వరంగల్, జూన్19(పీసీడబ్ల్యూ న్యూస్):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వరంగల్ , టీబీ అలర్ట్ ఇండియా ఆధ్వర్యంలో పిల్లల్లో క్షయ వ్యాధి నివారణ గురించి అవగాహన , శిక్షణ కార్యక్రమం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఎ) హాల్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బీ సాంబశివరావు మాట్లాడుతూ డివిజన్, మండల స్థాయిల్లో పిల్లల్లో క్షయను గుర్తించడంపై అవగాహన, చైతన్య కార్యక్రమాలు నిర్వహించి సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య సిబ్బంది, ఏరియా ఆసుపత్రి, జిల్లా ఆసుపత్రులు, ప్రైవేట్ సంస్థలు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో క్షయ రహిత జిల్లాగా మార్చుదమని ఆయన అన్నారు. క్షయ వ్యాధి ఒక అంటువ్యాధి దీని యొక్క ప్రివలెన్స్ రేట్ రోజురోజుకు అధికమవుతున్నది కాబట్టి ప్రజలంతా క్షయ వ్యాధి లక్షణాలు ఉన్నట్లయితే వెంటనే వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సహాయంతో పరీక్షలు నిర్వహించుకోని తగిన చికిత్సలు తీసుకోవాలని కోరినారు. పెద్దలకు వ్యాధి లక్షణాలు ఉన్నట్లయితే త్వరగా గుర్తిస్తాము కానీ చిన్నపిల్లలలో వ్యాధి లక్షణాలను గుర్తించడంలో కొంత ఆలస్యం జరగడం వలన చాలామంది పిల్లలు క్షయ వ్యాధితో మరణిస్తున్నారని తెలిపారు . ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యు నైజేషన్ అధికారి డాక్టర్ ప్రకాష్, డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ కొమురయ్య, క్షయ వ్యాధి నియంత్రణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఆచార్య , జిల్లా విద్యాశాఖదికారి జ్ఞానేశ్వర్ జిల్లా సంక్షేమ శాఖ అధికారి. ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ అర్చన, డాక్టర్ విజయ్ కుమార్ , మెడికల్ ఆఫీసర్లు, సీడీపీవో లు, ఎన్ టి ఈ పి టీం, ఆర్ బి ఎస్ కె, డిపీహెచ్‌ఎన్‌ఓ మనోజ , ఆశా నోడల్ ఆఫీసర్లు. టీబీ అలర్ట్ ఇండియా స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ బాలసుబ్రహ్మణ్యం, స్టేట్ టెక్నికల్ మేనేజర్ హెప్సిభా. డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ గుండె సురేందర్ పాల్గొన్నారు.

# మహిళా సంఘాలను బలోపేతం చేయడమే ప్రభుత్వం లక్ష్యం

● మహిళలు ఆర్థిక స్వావలంబన చెందాలి

● జగ్గన్నపేట గ్రామంలో కుట్టుమిషన్ శిక్షణ ముగింపు కార్యక్రమంలో కుట్టు మిషన్లు ధ్రువపత్రాల పంపిణీ









**ములుగు జిల్లా, జూన్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా కేంద్రంలో పలు కార్యక్రమాలలో మంత్రి సీతక్క పాల్గొని మాట్లాడుతూ మహిళా సంఘాలను బలోపేతం చేసి వారికి ఆర్థిక స్వావలంబన చేకూర్చడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు గురువారం ములుగు జిల్లాలోని జగ్గన్నపేట గ్రామం ఆశ్రమ జూనియర్ కళాశాల ప్రాంగణం లో కుట్టు మిషన్ ఉచిత శిక్షణ పొందిన మహిళలకు కుట్టు మిషన్ ధ్రువపత్రాలను రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్ లతో కలిసి పంపిణీ చేశారు ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ చాలా మంది నైపుణ్యం లేని కారణంగా ఉపాధికి దూరంగా ఉంటున్నారని దూర ప్రాంతాలకు పనికోసం వెళ్ళి మళ్ళీ ఇంటికి వెనుతిరిగి వస్తున్నారని ఈ పరిస్థితి దృష్టిలో పెట్టుకొని మహిళలు ఉన్నదగ్గరనే ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఆలోచనతో వారికి ఈ కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగినదని అన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం మహిళల అభివృద్ధి కొరకు కట్టుబడి పనిచేస్తున్నదని అన్నారు వివిధ పాఠశాలల్లో అవసరమైన మేరకు ఏకరూప దుస్తులను మహిళా సంఘాలకు ఆర్డర్ ఇచ్చి వారి ద్వారా విద్యార్థులకు బట్టలు కుట్టించడం ద్వారా మహిళా సంఘాలకు దాదాపు 30 కోట్ల రూపాయల లాభం వారికి చేకూర్చడం జరిగినదని తెలిపారు భవిష్యత్తు లో రాబోయే విద్యాసంస్థలలోని పిల్లలకు కూడా మహిళా సంఘాల ద్వారానే బట్టలు కుట్టేలా వారికి ఆర్డర్ లు ఇవ్వడం జరుగుతుందని అన్నారు 15 సం.ల నుండి 60 సం.ల లోపు వయస్సున్న మహిళలు అందరూ తప్పకుండా మహిళా సంఘాలలో చేరాలని పిలుపునిచ్చారు ప్రభుత్వం మహిళా సంఘాలకు ఆర్థిక చేయూత కొరకు ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అందులో భాగంగానే మహిళా సంఘాలకు పెట్రోల్ బంక్ లు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు బస్సులు సోలార్ విద్యుత్తు ఉత్పత్తి అవకాశాలను అందించడం జరుగుతుందని అన్నారు మహిళలు ప్రభుత్వ సహకారాన్ని వినియోగించుకొని ఉన్నతంగా ఎదగాలని తద్వారా తెలంగాణ ప్రగతి పథంలో నడిచేలా మనమంతా ముందడుగు వేద్దామని అభిలషించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మహిళలను ఆర్థికంగా పరిపుష్టం చేసే ఉద్దేశ్యంతో మంత్రివర్యులు ప్రత్యేక చొరవతో జగ్గన్నపేట గ్రామంలో వినూత్నంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు నైపుణ్య శిక్షణ ఇవ్వడమే కాకుండా శిక్షణతో పాటు ఉపాధి కల్పించినప్పుడు మాత్రమే అది సార్థకం అవుతుంది. ఇలాంటి ఒక మంచి కార్యక్రమం ఇంతటితోనే ఆగిపోకుండా వివిధ కంపెనీలతో ఒప్పందం చేసుకొని ప్రతిభావంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న వారికి నెలవారీ ఆదాయం కూడా చేకూరేలా చూసి ఈ కార్యక్రమాన్ని పరిపూర్ణం చేయడం జరుగుతున్నదని ఇప్పటికే 3 కంపెనీలతో మాట్లాడటం జరిగిందని వివరించారు ఈ కార్యక్రమంలో ముందుగా జిల్లా సంక్షేమ అధికారి తుల రవి మాట్లాడుతూ జిల్లాలో మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క చొరవతో జగ్గన్నపేట గ్రామంలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ పరిధిలోని జిల్లా మహిళా సాధికారత కేంద్రం ములుగు ఆధ్వర్యం లో డేటా ప్రో సంస్థ శిక్షణ సహకారంతో గత నెల రోజులుగా గ్రామంలోని అర్హులైన 175 మంది మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ అందించడం జరిగినదని అన్నారు జిల్లా కలెక్టర్ అనునిత్యం మమ్మల్ని వెన్నంటి నడిపి ఈ కార్యక్రమం విజయవంతం చేసేలా ప్రోత్సహించారని అన్నారు అనంతరం డేటాప్రో సంస్థ నిర్వాహకులు రవీందర్ మాట్లాడుతూ మంత్రివర్యులు సీతక్క ప్రత్యేక చొరవతో ఇంతటి భారీ కార్యక్రమాన్ని చేపట్టి జిల్లా మహిళా సాధికారతా కేంద్రం ములుగు నేతృత్వం లో మా డేటాప్రో సంస్థ ద్వారా విజయవంతము గా ఇట్టి కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు ఇంతటి అవకాశం ఇచ్చినందుకు మంత్రికి జిల్లా కలెక్టర్ కు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు అనంతరం లబ్దిదారులకు మొదటి విడతగా 75 కుట్టు మిషన్ లను మంత్రి అందచేశారు అనంతరం ఐసిడిఎస్ ములుగు ప్రాజెక్టు సిడిపిఓ శిరీష ఆధ్వర్యంలో అమ్మమాట అంగన్వాడీ బాట కార్యక్రమం లో భాగంగా స్థానిక అంగన్వాడీ కేంద్రం లో చేరిన చిన్నారులకు మంత్రి సీతక్క కలెక్టర్ లు అక్షరాభ్యాసం చేశారు పిల్లలు మంత్రి సమక్షంలో ఎంతో ఉల్లాసంగా పాటలు పాడి వినిపించారు పిల్లల ఉత్సాహాన్ని చూసి మన అంగన్వాడీ పిల్లలు కార్పోరేట్ కు ధీటుగా ఉత్సాహంగా చదవడం ఎంతో సంతోషంగా ఉందని సిబ్బందిని మంత్రి అభినందించారు ఈ కార్యక్రమం లో జిల్లా సంక్షేమాధికారి తుల రవి డి.ఎస్.పి రవీందర్ ట్రైబల్ వెల్ఫేర్డి డి పోచం ఎంపి డి రామక్రిష్ణ జిల్లా మహిళా సాధికారతా కేంద్రం (డిహెచ్ఈడబ్ల్యూ) డీఎంసీ రమాదేవి టిసిపిఓ జె ఓంకార్ ఐసిడిఎస్ ములుగు ప్రాజెక్టు పరిధిలోని వివిధ సెక్టార్ల సూపర్వైజర్లు జిల్లా మహిళా సాధికారతా కేంద్రం డిసిపియు సిహెచ్ఎల్ సఖి డేటాప్రో సంస్థల సిబ్బంది శిక్షణ లో పాల్గొన్న మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు







# ఘనంగా రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు

- పుట్టినరోజు వేడుకల్లో మంత్రి సీతక్క

**ములుగు జిల్లా, జూన్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లా కేంద్రంలోని ఇంచర్ల ఎం ఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు భావి భారత ప్రధాని ప్రస్తుత ఎంపి రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క హాజరైనారు ములుగు జిల్లా కేంద్రంలోని గట్టమ్మ తల్లి దేవాలయం లో ప్రత్యేకం పూజలు నిర్వహించి అనంతరం సుమారు 3 వేల బైక్ లతో ర్యాలీ గా ఇంచర్ల ఎం ఆర్ గార్డెన్ వరకు చేరుకోవడం జరిగింది అనంతరం కార్యకర్తల నడుమ రాహులు గాంధీ పుట్టిన రోజు సందర్భంగా కేకు కట్ చేసి శు భాకాంక్షలు తెలిపిన మంత్రి సీతక్క ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ దేశం కోసం ప్రాణం ఇచ్చిన కుటుంబం రాహుల్ గాంధీ కుటుంబం అని భారత దేశ ప్రజలను ఏకం చెయ్యడం కోసం భారత్ జోడో పాదయాత్ర రాహులు గాంధీ చెయ్యడం జరిగిందని మంత్రి సీతక్క అన్నారు కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సూర్య రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివ సేన రెడ్డి సోషల్ మీడియా ఇంచార్జి సామ రామ్మోహన్ రెడ్డి యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి రాష్ట్ర ఇంచార్జి యూత్ కాంగ్రెస్ జలీల్ నేత కైలాష్ నేత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లాడి రాంరెడ్డి తో పాటు యువజన కాంగ్రెస్ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ కార్యాలయాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**హనుమకొండ, జూన్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని పలు ప్రభుత్వ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ గురువారం పరిశీలించారు. ఇటీవల హనుమకొండ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన స్నేహ శబరీష్ జిల్లా కలెక్టరేట్ లోని పరిపాలన విభాగం, డీ, ఇ సెక్షన్లతోపాటు ఎలక్షన్ సెల్, మినీ కాన్ఫరెన్స్ హాల్, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్, చైల్డ్ కేర్ సెంటర్, రికార్డు రూమ్, ఎన్ఐసి, వీడియో కాన్ఫరెన్స్ హాల్ ను జిల్లా కలెక్టర్ సందర్శించి అధికారులను కలెక్టర్ పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వైవి గణేష్, కలెక్టరేట్ ఏవో గౌరీ శంకర్, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



# స్వచ్ఛతకు వంద రోజుల ప్రణాళిక

- 5వ వార్డులో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం




**హుజూరాబాద్,జూన్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):** హుజూరాబాద్ పట్టణాన్ని నివాసయోగ్యమైన, స్థిరమైన, పర్యావరణ అనుకూల నగరంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో చేపట్టిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా గురు వారం 5వ వార్డులోని ఒడ్డెరకాలనీలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా, కాలనీలోని రోడ్లకు ఇరువైపులా పెరిగిన గడ్డి మొక్కలు, చెత్తాచెదారాన్ని తొలగించి "జంగిల్ క్లియరెన్స్"చేశామని మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాల కారణంగా మురికి కాలువల నుండి రోడ్లపైకి నీరు చేరకుండా నిరోధించ డానికి, కాలువల్లో పేరుకుపోయిన సిల్ట్ (పూడిక), మట్టిని తొలగించారు.అలాగే, రోడ్లపై వాహనాలకు అడ్డుగా ఉన్న మొరం, ఇసుక కుప్పలను జేసీబీల సహాయంతో తొలగించారు.పారిశుద్ధ్య కార్యక్ర మంతో పాటు, వార్డు ప్రజలకు తడి, పొడి చెత్తలను వేరు చేయడం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. తడి, పొడి చెత్తను వేరు చేయడం ద్వారా పర్యావ రణాన్ని పరిరక్షించవచ్చుని, వ్యర్థాల నిర్వహణ సులభతరం అవుతుంద ని వివరించారు.ఈ కార్యక్రమంలో పురపాలక సంఘ మేనేజర్ ఆర్. భూపాల్ రెడ్డి, సీనియర్ సహాయకులు జె. శ్రీకాం త్, జూనియర్ సహాయకులు రవీందర్, రాజయ్య, ఎన్విరాన్మెంట ల్ ఇంజనీర్ పి. వినయ్, వార్డు అధికారులు, సానిటరీ జవాన్లు రోంటాల సుధీర్, ప్రతాప రాజు, ఆరెల్లి రమేష్, టి. కుమారస్వామి, పి. అనిల్ కుమార్, మెప్మా ఆర్పీలు మరియు ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# హుజురాబాద్‌లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు





**హుజూరాబాద్,జూన్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):** భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, రాయ్‌బరేలి ఎంపీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను హుజురాబాద్ నియోజకవర్గంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు రెండు వేర్వేరు కార్యక్రమాల్లో జరిగాయి. **అంబేద్కర్ చౌరస్తాలో సంబరాలు...** హుజురాబాద్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చల్లూరి రాహుల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో ప్రత్యేక వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భం గా రాహుల్ గాంధీ చిత్రపటానికి పాలభిషేకం చేసి, కేకు కట్ చేసి సంబరాలు చేసుకున్నా రు. అనంతరం, స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంచిపెట్టి, వారు త్వరగా కోలుకోవాలని, అలాగే రాహుల్ గాంధీ ఆయురారోగ్యాలతో ఉండాల ని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ నాగమణి, హుజురాబాద్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శులు శనిగారం తరుణ్ కుమార్, సందీప్, రేవంత్, మండల ఉపాధ్యక్షులు మేకల రాజ్‌కు మార్, అరుణ్ కుమార్, రేణిగుంట్ల సందీప్, నాయకులు కిరణ్ రెడ్డి, మధుకర్ తదితరులు పాల్గొన్నారు. **గురుకుల పాఠశాలలో మొక్కలు నాటడం..** మరో కార్యక్రమంలో, హుజురాబాద్ మండలం యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పంజాల అరవింద్ ఆధ్వర్యంలో హుజురాబాద్ పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల వెల్ఫేర్ బాయ్స్ గురుకుల పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటి రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్వేషాన్ని వీడి, ప్రేమను పంచాలనే సందేశంతో కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు రాహుల్ గాంధీ చేపట్టిన పాదయాత్రను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ హుజురాబాద్ మండల అధ్యక్షులు పంజాల అరవింద్ గౌడ్, ఉపాధ్యక్షులు మేకల రాజు కుమార్, చల్లూరి విష్ణువర్ధన్, ప్రధాన కార్యదర్శి పంజాల రాజు గౌడ్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షురాలు గోస్కులా నాగమణి, నాయకులు లావణ్య, పిట్ట సాయి, ఏనుగుల బన్నీ, సాయి, గోస్కులా మధుకర్, బన్నీ, రాజేష్, సాయి, సాయితేజ తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ పక్షాన ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు..



**కరీంనగర్ టౌన్, జూన్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ పట్టణంలోని 5వ డివిజన్ లో రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ పక్షాన జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో టి పి సి సి జనరల్ సెక్రెటరీ రహమత్ హుస్సేన్, మైనార్టీ సెల్ చైర్మన్ మహమ్మద్ తాజుద్దీన్, సిటీ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ అబ్దుల్ బారి, మెహరాజ్, ములకల కవిత, మహమ్మద్ బషీర్, షహేన్నా, హస్తపురం లత, జ్యోతి రెడ్డి, అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు..

- యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు ఏర్పాటు
- ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే నాయిని,రాష్ట్ర మీడియా,కమ్యూనికేషన్ చైర్మన్

**హనుమకొండ, జూన్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):** పార్లమెంట్ ప్రధాన ప్రతిపక్ష నేత,ఎంపీ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను గురువారం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.యువజన కాంగ్రెస్ శ్వేత ఆధ్వర్యంలో నిర్వహించిన రక్త దానం శిబిరాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర మీడియా,కమ్యూనికేషన్ చైర్మన్ శ్రీ సామ రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.స్థానిక ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిస్ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.తలసేమియా వ్యాధితో బాధపడుతున్న వారికి రాహుల్ గాంధీ జన్మదినం ఓ మంచి కార్యక్రమం కావాలని ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు.దాతలకు సర్టిఫికేట్స్ అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. స్వతంత్ర దేశం నుంచి నేటి వరకు ఈ దేశం కోసం ప్రాణత్యాగాలు చేస్తున్న ఏకైక కుటుంబమని, రాహుల్ గాంధీ అట్టడుగు వర్గాలకు అండగా నిలిచేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు చేపట్టిన రాష్ట్రాల్లో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన రేషన్ కార్డులు,ఆరోగ్యశ్రీ,ఫీజు రీయింబర్స్ మెంట్ లాంటి ఎన్నో పథకాలతో నేడు పేద, మధ్యతరగతి ప్రజలకు మేలు జరుగుతుందన్నారు.ఈ వేడుకల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# దేశం సమైక్యత, సమగ్రత, రాజ్యాంగ పరిరక్షణ కోసం తపించే వ్యక్తి రాహుల్ గాంధీ

- దేశవ్యాప్తంగా పాదయాత్ర చేపట్టి భాషా, మతాల ప్రాతిపదికన దేశాన్ని విడదీయాలనుకునే వారి ఆట కట్టించిన నేత రాహుల్ గాంధీ: మానకొండూరు ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు డాక్టర్. కవ్వంపల్లి సత్యనారాయణ..
- దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించగలిగే సత్తా ఉన్న నాయకుడు రాహుల్ గాంధీ - సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి...



**కరీంనగర్ టౌన్ జూన్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):** నేడు లోక్ సభ ప్రతిపక్ష నేత, జాతీయ కాంగ్రెస్ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మానకొండూర్ ఎమ్మెల్యే జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి రహ్మత్ హుస్సేన్ తో పాటు పలువురు నేతలు హాజరైనారు దేశ ప్రజల మనసులో సుస్థిర స్థానాన్ని ఏర్పాటు చేసుకున్న రాహుల్ గాంధీ దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపించడానికి సర్వశక్తులు ఉన్నటువంటి రాహుల్ గాంధీ రాబోయే రోజుల్లో ప్రధానమంత్రిగా పదవి చేపట్టి ఈ దేశానికి సేవలు అందించాలని వారు నిండు నూరేళ్లు ఆ భగవంతుని దీవెనలతో, దేశ ప్రజల ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకుంటున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి రహమత్ హుస్సేన్ నాయకులు ఎండి తాజ్, కర్ర సత్య ప్రసన్న రెడ్డి, మడుపు మోహన్, శ్రావణ్ నాయక్, గడ్డం విలాస్ రెడ్డి, ఆకారపు భాస్కర్ రెడ్డి, చర్ల పద్మ, బొబ్బిలి విక్టర్, గుండాటి శ్రీనివాస్, నిహాల్, వంగల విద్యాసాగర్, కల్వల రామచందర్, తోట అంజయ్య, కర్ర రాజశేఖర్, నెల్లి నరేష్, మంద మహేష్, ఎండి చాంద్, హస్తపురం రమేష్, ఇన్నారెడ్డి, దన్నా సింగ్, హస్తపురం తిరుమల, పెద్ది గారి తిరుపతి, సలీమ్ ఉద్దీన్, వెన్నం రజిత రెడ్డి, కట్టె కోల ప్రభాకర్, భాకరాప్ శివయ్య, కంకణాల అనిల్ కుమార్, గుప్తా మేకల నరసయ్య, మాదాసు శ్రీనివాస్, అందశంకర్, షబానా, చింతల కిషన్, హనీఫ్, మూల జయపాల్, హసీనా, దిండుగాల మధు, జొన్నల రమేష్, కటకం కృష్ణ, జ్యోతి రెడ్డి, బొమ్మ ఈశ్వర్ గౌడ్ ములకల కవితయోన, శ్రీరాముల రమేష్, కాంపల్లి కీర్తి కుమార్, మాసూమ్ ఖాన్, మామిడి సత్యనారాయణరెడ్డి దండి రవీందర్, కూన దామోదర్, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, కొలగాని అనిల్, ఫజల్, సుదర్శన్ ఖలీమ్, అనరాస కుమార్, తీట్ల ఈశ్వరి, ఇర్ఫాన్, బత్తుల రాజకుమార్, పర్వత మల్లేశం ముక్క భాస్కర్, యనమల మంజుల, సోహెల్ తదితరులు పాల్గొన్నారు.






# మాజీ ఎమ్మెల్యే గండ్ర దంపతులకు ఘన స్వాగతం

**- బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం రవీందర్**

**చిట్యాల, జూన్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ, తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను అమెరికాలో దిగ్విజయంగా నిర్వహించి అమెరికా పర్యటన ముగించుకొని, నేడు స్వదేశానికి తిరిగి వస్తున్న వరంగల్ జిల్లా జడ్పీ మాజీ ఛైర్పర్సన్ , భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి మరియు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి గార్లకు రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ లో ఘన స్వాగతం పలికిన బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం రవీందర్. మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్. సొసైటీ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి. మాజీ ఎంపిటిసి.వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్. మడికొండ రవీందర్. పెరమండ్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# పిడిఎస్ బియ్యం పట్టివేత

- ముగ్గురిపై కేసు నమోదు
- చిట్యాల ఎస్సై శ్రావణ్ కుమార్



**చిట్యాల,జూన్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం జడలు పేట గ్రామ శివారులో నమ్మదగిన సమాచారం ప్రకారం మేఘన రైస్ మిల్లులో అనుమానాస్పదంగా ఒక లారీ లోడు బియ్యంతో ఉండగా చిట్యాల ఎస్ఐ శ్రావణ్ కుమార్ మరియు టాస్క్ ఫోర్స్ వారితో వెళ్లి పట్టుకొని చిట్యాల పోలీస్ స్టేషన్ కు తరలించి భూపాలపల్లి సివిల్ సప్లయ్ అధికారులకు సమాచారం ఇవ్వగా వారు వచ్చి పంచనామా నిర్వహించి అందులో 520 బస్తాలు 260 క్వింటాల పిడిఎస్ బియ్యంను స్వాధీనం చేసుకొని బియ్యం తరలించిన లారీ డ్రైవర్ తోట్ల రవి ఖమ్మం కు చెందిన జగదీష్ మరియు రైస్ మిల్ ఓనర్ అయ్యల మహేందర్ లపై కేసు నమోదు చేసినట్లు సుమారు పిడిఎస్ బియ్యం విలువ రూ"6,76,000/ఉందని చిట్యాల ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు

# నూతన డిఎస్పికి స్వాగత పలకరింపు

**మహా ముత్తారం, జూన్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):** కాటారం డిఎస్పీగా ఇటీవల నూతన బాధ్యతలు చేపట్టిన సూర్యనారాయణను మహాముత్తారం మండలానికి చెందిన రాష్ట్ర ఎలక్షన్ క్యాంపెనింగ్ జెయింట్ కన్వీనర్ ఇనుకొండ వెంకటరెడ్డి జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీ తూటి భాస్కర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.



# బనకచర్లపై బిఆర్ఎస్ రాజకీయ చిచ్చు !



బనకచర్ల ప్రాజెక్టుపై రాజకీయ నాయకులు మళ్ళీ వివాదం రేపి పబ్బం గడుపుకునే ప్రయత్నంలో ఉన్నారు. గతంలో ఉమ్మడి ఎపిలో బాబ్లీ గొడవ చేశారు. అది సమిసిపోయింది. తాజాగా బనకచర్ల దొరికింది. ఇప్పుడు దీనిని సాగదీస్తూ, సమస్యలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేసే యత్నాలు మొదలయ్యాయి. రాయల సీమకు నీరందిస్తామని జగన్‌తో లంచ్ మీటింగ్‌లో ప్రకటించిన కెసిఆర్ పార్టీ బిఆర్ఎస్ ఇప్పుడు బనకచర్లపై విమర్శలు అందుకుంది. బనకచర్ల అనేది వృధాగా పోతున్న గోదావరి నీళ్లను మాత్రమే నిల్వచేసే ప్రాజెక్ట్. దీని నిర్మాణంతో ఎగువన ఉన్న తెలంగాణలో నీటిని తరలించుకునే అవకాశం లేదు. పైన నీళ్లు లేకుంటే గోదావరి ఎండిపోతుంది. అప్పుడు బనకచర్లకు నీరు వెళ్లడం అసాధ్యం కూడా. మొన్నటి వరకు తెలుగు రాష్ట్రాలు ఒక్కటే. ఉమ్మడి ఎపి అయినా, విడిపోయి రెండు రాష్ట్రాలుగా వేరయినా రైతులు, ప్రజలు ప్రయోజనాలు పొందాల్సిందే. నిజానికి గోదావరిలో ఏటా వందల టిఎంసిల నీరు వృధాగా సముద్రంలో కలుస్తున్నాయి. ఇలా మనం ఏటా వర్షాకాలంలో వృధాగా పోతున్న నీటిని చూసి చింతిస్తున్నాం తప్ప అడ్డుకట్ట వేయడానికి ప్రయత్నించడం లేదు. కాళేశ్వరం పేరుతో కట్టిన ఆనకట్ట వృధాగా పోయింది. కేవలం కమీషన్ల కోసం కట్టి ఇంజనీరింగ్ ప్రతిభ అని చెప్పుకున్న కెసిఆర్, ఇప్పుడేమో, దానిపై విచారణ సాగగానే మాటమారుస్తున్నారు. కాళేశ్వరం సరిగా కట్టివుంటే, సరైన ప్రాంతంలో డిజైన్ చేసివుంటే గోదావరి నీళ్లను మనం ఉపయోగించుకునే వీలుండేది. కానీ ఇప్పుడది తెల్ల ఏనుగులా మారింది. రాజకీయ నాయకులు తమ పబ్బం గడుపుకోవడానికి ఎలా వ్యవహరిస్తారన్న దానికి కాళేశ్వరం ప్రత్యేక ఉదాహరణ. బిబిసి సహా అనేక చోట్ల దీనిని మానవనిర్మిత అద్భుతంగా ప్రచారం చేసుకున్న కెసిఆర్, ఆయన బృందం ఇప్పుడు కేబినేట్ అనుమతితోనే నిర్మించామని మాటమార్చారు. నిజానికి గోదావరి జలాలను ఎంతగా వినియోగించుకుంటే అంతమంచిది. చుక్కనీరు కూడా సముద్రంలో కలిసి పోకుండా తెలంగాణ, ఎపిలు ఉమ్మడిగా ప్రణాళికలు సిద్ధం చేయాలి. అంతేగాని వివాదాలు కాదు. దీనికోసం కేంద్రాన్ని కలవడం, సుప్రీం కోర్టుకు వెళ్లడం సరికాదు. ఈ వ్యవహారంలో చిచ్చురాజేసి చలి కాచుకోవాలన్న బిఆర్ఎస్ ప్రయత్నాలు కూడా ఆమోద యోగ్యం కాదు. నిజానికి బనకచర్ల అనుసంధానంపై రగడను బీఆర్ఎస్ పార్టీ ప్రముఖంగా లేవదీసింది. ఆ పార్టీ అధికార మీడియాలో ప్రతిరోజూ వరసబెట్టి ఈ అనుసంధానానికి, ఆంధ్రప్రదేశ్‌కు వ్యతిరేక కథనాలు వస్తున్నాయి. ఎగువ రాష్ట్రమైన తెలంగాణ ఉపయోగించుకోగా మిగిలిన నీరే కిందకు పోతుందనే స్పృహ లేకుండా బీఆర్ఎస్ తీరు ఉంది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ కుంభకోణం బీఆర్ఎస్ పార్టీ మెడకు చుట్టుకోవడంతో దాన్ని పక్కదారి పట్టించేందుకు బనకచర్ల వ్యవహారాన్ని బిఆర్ఎస్ ప్రచారం చేసుకుంటోంది. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీలో పిల్లర్లు దెబ్బ తిని నీటిని నిల్వ చేయక పోవడానికి, అవినీతిపై కమిషన్ విచారణ చేయడంతో వ్యూహాత్మకంగా బిఆర్ఎస్ బరితెగింపు రాజకీయం చేస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై న్యాయ విచారణ జరుపుతున్న ఘోష్ కమిషన్ ముందు కేసీఆర్ విచారణకు హాజరై ప్రశ్నలకు సమాధానమిచ్చారు. అయితే కాళేశ్వరం ఎపిసోడ్ నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు బీఆర్ఎస్ పార్టీ బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టుపై దుమ్మెత్తి పోస్తోందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇలాంటి వాదనలు తీసుకుని వచ్చే వారి రాజకీయ దురుద్దేశ్యాలను ఎండగట్టాల్సిందే. ఈ నీటిని పూర్తిగా ఎలా నిలువరించాలో ఆలోచన చేయాలి. తెలంగాణ వాడుకోగా మిగిలిన నీళ్లు కిందకు వస్తేనే ఆంధ్రప్రదేశ్ ఉపయోగించుకొనే వీలుంటుంది. అప్పుడే బనకచర్లకు నీరు వెళుతుంది. అంతే తప్ప సముద్రంలోకి వెళ్లదు. ఈ ఆలోచన మంచిదే. మహారాష్ట్ర కట్టిన బాబ్లీ ప్రాజెక్టు గేట్లు ఎత్తితేనే శ్రీరామ్‌సాగర్‌కు నీళ్లు వస్తున్నాయి. గోదావరి నదిలో దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ తన వాటాకు మించి ప్రాజెక్టులు కట్టుకొంటే పై నుంచి అవసరమైన మేరకు నీళ్లు రాకుంటే అవి వృధాగా ఉండాల్సిందే. బనకచర్ల ద్వారా వృధానీటి తరలింపు సఫలమైతే నదుల అనుసంధానానికి అడుగు వేసిన వారం అవుతాం. కేంద్రం కూడా ఇలాంటి సమస్యలపై సత్వరంగా స్పందించి, ఇరు రాష్ట్రాల ప్రతినిధులతో చర్చించాలి. అంతేతప్ప తాత్సారం చేయరాదు. చోద్యం చూడరాదు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య నీటివాటాల వివాదం అపరిష్కృతంగా ఉంది. కృష్ణా విషయంలో తరచూ కీచులాటలు తప్పడం లేదు. ఒకవేళ బనకచర్ల సాకారం అయితే కృష్ణాపై ఒత్తడి తగ్గుతుంది. గోదావరి ట్రిబ్యునల్ కేటాయించిన 1486.85 టీఎంసీల్లో 957.85 టీఎంసీల నీళ్లు తమవని తెలంగాణ చెబుతున్నది. ఇదే నిజమైతే... ఈ నీటిని నిలవచేయడానికి అవసరమైన ప్రాజెక్టులు నిర్మించాలి. ట్రిబ్యునల్ నియామకమైతే దాని ముందు తన వాటాను గురించి వాదించవచ్చు. ప్రస్తుతం తను చెబుతున్న వాటా మేరకు కొన్ని ప్రాజెక్టుల డీపీఆర్‌లు ఆమోదం కోసం కృషి చేస్తున్నది. తెలంగాణ కూడా గోదావరి జలాలను ఒడిసిపట్టే ప్రయత్నం చేయడంలో తప్పు లేదు. అయితే దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ ఎన్ని ప్రాజెక్టులు కట్టుకున్నా, ఇక్కడి నుంచి నీరు కిందికి పోతేనే వారి ప్రయత్నం ఫలిస్తుంది. ఎగువ రాష్ట్రాలు నిర్మించే ప్రాజెక్టులపై సాధారణంగా దిగువ రాష్ట్రాలు అభ్యంతరాలు చెబుతాయి. ఎందుకంటే దిగువన ఉన్న తమకు నీరు వస్తుందో రాదో అన్న భయం ఉంటుంది. ఆల్మట్టి, నారాయణపూర్ , బాబ్లీ ప్రాజెక్టులు ఇలా కట్టినవే. దీంతో కృష్ణా గోదవరుల్లో సకాలంలో నీరు రావడం లేదు. ఎగువన భారీ వర్షాలు పడి, ప్రాజెక్టుల్లోకి నీరు వస్తేనే కృష్ణమ్మ గలగలలు వినిపిస్తాయి. ఇదే క్రమంలో తెలంగాణ ప్రాజెక్టులు కడితే ఎపికి నష్టం తప్ప, ఎపి ప్రాజెక్టులు కడితే తెలంగాణకు నష్టం ఉండబోదు. పోలవరం వల్ల వరద ముంపు ఉందంటున్న తెలంగాణ నేతలు, దానినీరు మరింతగా రాకుండా కిందకు వెళితే మంచిదే అన్న విషయం ఆలోచించడం లేదు. దిగువన ఉండే ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టులు కట్టుకొంటే ఎగువన వుండే తెలంగాణకు ఏ విధంగా నష్టం కలుగుతుందో బిఆర్ఎస్ నేత హరీష్ రావు చెప్పాలి. రాయలసీమకు నీళ్లు పారిద్దామన్న కెసిఆర్ ఈ పంచాయితీపై ఎందుకు నోరు మెదపడం లేదో చెప్పాలి. తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఉన్న ప్రాజెక్టులకు వాడుకోగా ఏటా అపారమైన వరదనీరు వెల్లువెత్తుతుంది. ఈ వరదనీటిని వాడుకొనేందుకే గోదావరిపై బనకచర్ల అనుసంధానం రూపకల్పన చేస్తున్నారు. ఈ వివాదం జటిలం కావడానికి బిఆర్ఎస్ కారణం తప్ప మరొకరు కాదు. దీంతో పాటు జగన్మోహన్‌రెడ్డి కూడా బాధ్యులే. 2020లో జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో కృష్ణ జలాలు పంపకానికి తోడు, గోదావరి జలాల వాటాలు తేల్చేందుకు ట్రిబ్యునల్ వేయాలని తీర్మానం చేశారు. అయితే కృష్ణ జలాల ట్రిబ్యునల్ కోసమే కేసీఆర్ పట్టుబట్టారు. దానితో బీజేపీ 2023 ఎన్నికల్లో రాజకీయ లబ్ది కోసం కృష్ణా ట్రిబ్యునల్ వేసింది. కానీ గోదావరి ట్రిబ్యునల్ ఇంతవరకు వేయలేదు. కేసీఆర్ లాగా జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం గోదావరి ట్రిబ్యునల్ కోసం కేంద్రం వెంట పడలేదు. సంవత్సరం గడచిపోయినా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కూడా గోదావరి ట్రిబ్యునల్‌పై అంత పట్టుదలగా లేదు. గోదావరి ట్రిబ్యునల్ నియామకమై ఎవరి వాటాలు ఎంతో తేలిపోయి ఉంటే, ఇప్పుడు గోదావరి బనకచర్ల అనుసంధానంపై తెలంగాణ వ్యతిరేకించే అవకాశం ఉండేది కాదు. పైగా ఏ నదీ పరీవాహక ప్రాంతంలోనైనా చిట్టచివరన వుండే రాష్ట్రానికి మిగులుతో పాటు వరద జలాలపై హక్కులు లభిస్తాయి. ఇది గుర్తిస్తే మంచిది

# యుద్ధరీతి.. ట్రంప్ దుర్నీతి



ప్రపంచంలో ప్రస్తుతం మూడు యుద్ధాలు బీభత్సంగా సాగుతున్నాయి. ఈ యుద్ధాల వెనుక అమెరికా వ్యూహం ఉందన్న సంగతి జగమెరిగిన సత్యం. ఉక్రెయిన్‌పై రష్యా సాగిస్తున్న దాడిలో ఉక్రెయిన్‌కు గత బైడెన్ ప్రభుత్వం అండదండలు అందించగా, ట్రంప్ అధికారంలోకి వచ్చిన తరువాత ఉక్రెయిన్‌ను బెదిరించి తన దారిలోకి ట్రంప్ తెచ్చుకున్నారు. రష్యా ఉక్రెయిన్ మధ్య కాల్పుల విరమణే కాదు, మళ్లీ యుద్ధం జరగకుండా సంధి కుదురుస్తానని ట్రంప్ బీరాలు పలికినా రష్యా తలొగ్గలేదు. ఫలితంగా ఆ రెండు దేశాల మధ్య పోరు సాగుతూనే ఉంది. ఇక గాజాపై ఇజ్రాయెల్ సాగిస్తున్న దాడుల్లో ఇజ్రాయెల్‌కు ట్రంప్ సహకరిస్తున్నారు. గాజాలో ఆకలి చావులు పెరిగిపోతున్నా బాధితులకు ఆహారం అందించే సహాయం కూడా ఇజ్రాయెల్ చేయడం లేదు. ఐక్యరాజ్య సమితి తరఫున అందించే ఆహార పదార్థాలను కూడా గాజాకు చేరనీయడం లేదు. ఈ అమానుషకాండ గురించి ట్రంప్ ఏమాత్రం ఖండించడం లేదు సరికదా హమాస్ ఉగ్రవాదుల నుంచి రక్షించుకునే హక్కు ఇజ్రాయెల్‌కు ఉందని, అందుకు ఏదైనా చేస్తుందని ట్రంప్ వత్తాసు పలుకుతున్నారు. గత ఆరు రోజులుగా ఇరాన్‌పై ఇజ్రాయెల్ సాగిస్తున్న బీభత్స యుద్ధం వెనుక ట్రంప్ వ్యూహం కొనసాగుతోంది. ఇరాన్ అణ్వాయుధాలను తయారు చేస్తోందన్న సాకుతో ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడులు ప్రారంభించింది. కానీ అమెరికా నిఘా సంస్థల దర్యాప్తు ప్రకారం ఇరాన్ అణ్వాయుధాల తయారీకి గత మూడేళ్లుగా దూరంగానే ఉంటోందని, అణు నిల్వలు సమృద్ధిగా ఉన్నా ఏ దేశంపై కూడా దాడులు చేయాలన్న ఆలోచనలో ఇరాన్ లేదని వెల్లడైంది. శాంతియుత ప్రయోజనాలకు అణుశక్తిని వినియోగించే హక్కు తమకు ఉందని, అందుకు కట్టుబడి అణుశుద్ధి కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని ఇరాన్ వాదిస్తోంది. అయినా ఇజ్రాయెల్ ఆగడం లేదు. ఇరాన్ ఏ క్షణంలో ఏ ముప్పు చేస్తుందో అన్న భయంతోనే దాడులు కొనసాగిస్తోంది. రెండు మూడు నెలలనుంచి ఇరాన్ పాలకవర్గం అణు ఒప్పందానికి రావాలని ట్రంప్ పిలుపునిస్తున్నారు. కానీ ఇరాన్ ప్రభుత్వానికి అమెరికాపై నమ్మకం కుదరడం లేదు. అయినా చర్చలు ప్రారంభమయ్యాయి. ఆరవ దఫా చర్చలు జూన్ 15 ఆదివారం ఒమన్ రాజధాని మస్కట్‌లో జరగాల్సి ఉంది. ట్రంప్ పెట్టిన షరతులకు ఇరాన్ తలవంచకపోవడంతో ట్రంప్‌కు సానుకూలమైన సమాధానం ఇరాన్ నుంచి రాలేదు. కానీ అంతకు రెండు రోజులముందే ఇరాన్‌పై ఇజ్రాయెల్ క్షిపణి దాడులు ప్రారంభం కావడం గమనార్హం. ఒకవైపు చర్చలకు ఆహ్వానిస్తూ మరోవైపు ఇజ్రాయెల్‌ను ఇరాన్‌పై ఎగదోయడంలో ట్రంప్ కపటనాటకమేమిటో సులువుగా చెప్పవచ్చు. పశ్చిమాసియాలో కల్లోలం సృష్టిస్తున్నది ఇరాన్ అని ఆరోపిస్తూ ఇజ్రాయెల్ ఆత్మరక్షణ కోసమే దాడులని వక్ర భాష్యం ట్రంప్ చెబుతున్నారు. మరి ఎలాంటి ఆధారాలు చూపించకుండా ఇరాన్‌ను ఆత్మరక్షణ లోకి నెట్టేయడం ఏం సబబు. ఇజ్రాయెల్ చర్యలన్నీ తనకు తెలుసని అంటూనే, తనకు చెప్పకుండానే నెతన్యాహు దాడులకు పాల్పడ్డాడని ట్రంప్ బుకాయిస్తున్నారు. ఇజ్రాయెల్ దాడులతో ఇరాన్‌లోని అణుశక్తి వనరులన్నీ ధ్వంసమయ్యాయి. తొమ్మిది మంది అగ్రశ్రేణి అణుశాస్త్రవేత్తలు, పలువురు మిలిటరీ కమాండర్లు నేలకొరిగారు. ఇజ్రాయెల్ ఇరాన్ పరస్పర దాడులు ఆపాలని సూచిస్తూ ఇరాన్ సుప్రీం లీడర్ ఖమైనీ ఎక్కడ దాక్కున్నారో తమకు తెలుసని, కానీ అంతం చేయకముందే లొంగిపోవడం మంచిదని ట్రంప్ ఏకపక్షంగా హెచ్చరించడం ఎవరికోసం. రెండు దేశాల మధ్య యుద్ధాన్ని ఆపడానికి పెద్దరికం వహించాల్సిన ట్రంప్ ఒక దేశాన్ని హెచ్చరిస్తూ మరో దేశానికి కొమ్ముకాయడం ప్రపంచ దేశాలన్నీ ఆక్షేపిస్తున్నాయి. ఇరాన్ కూడా ఆగడం లేదు ప్రతిదాడులు భీకరంగా సాగిస్తోంది. ఇజ్రాయెల్ ఐరన్ డోమ్‌కు ఇప్పటికే చిల్లులు పడడంతో ఇరాన్ ప్రయోగించే క్షిపణులు ఇజ్రాయెల్‌లోని కీలక ప్రాంతాలకు దూసుకొస్తున్నాయి. వీటిని అడ్డుకోవడానికి ఇజ్రాయెల్ భారీగా ఖర్చు చేయవలసి వస్తోంది. గగనతల రక్షణ వ్యవస్థ నిర్వహణ కోసం ఒక్క రాత్రికి ఏకంగా 285 మిలియన్ డాలర్ల మేర (భారత కరెన్సీలో దాదాపు రూ. 2400 కోట్లు) ఖర్చు చేస్తున్నట్టు తెలుస్తోంది. అమెరికా నుంచి సాయం అందకపోతే ఇజ్రాయెల్ రక్షణ వ్యవస్థ 1012 రోజుల్లోనే క్షీణిస్తుందని తెలుస్తోంది. ఇజ్రాయెల్ ఇరాన్ దేశాల మధ్య దాడులు మంగళవారం నాటికి ఐదో రోజు చేరుకోవడంతో కెనడాలో జి7 అగ్రనాయక సమావేశం నుండి మధ్యలోనే హడావిడిగా ట్రంప్ వాషింగ్టన్‌కు ప్రయాణమయ్యారు. వెంటనే సిచువేషన్ రూమ్‌కు చేరుకుని ఇజ్రాయెల్‌కు మద్దతుగా ఇరాన్‌పై ప్రత్యక్ష దాడులకు సన్నాహాలు చేయడం ముఖ్యంగా గమనించాల్సి ఉంది. అలాగే సిచువేషన్ రూమ్ నుంచి ఇజ్రాయెల్ అధ్యక్షుడు నెతన్యాహుతో గంటసేపు ఫోన్‌లో మాట్లాడడం విశేషం. ఇజ్రాయెల్‌ను, ఇరాన్‌ను చర్చల పేరుతో తన కాళ్ల వద్దకు రప్పించుకుని యుద్ధ విరమణకు ప్రయత్నించే శాంతిదూతగా ప్రచారం చేసుకోవాలన్నది ట్రంప్ ఎత్తుగడ. కానీ ఎట్టి పరిస్థితుల్లోనూ లొంగే ప్రసక్తి లేదని ట్రంప్‌కు ఖమేనీ కౌంటర్ ఇచ్చారు. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీని చంపితే కానీ యుద్ధం సమాప్తం కాదని నెతన్యాహు బహిరంగంగా ప్రకటించారు. ట్రంప్ కూడా సద్దాం హుస్సేన్‌కు పట్టిన గతే ఖమేనీకి పడుతుందని హెచ్చరించారు. పశ్చిమాసియా కల్లోలంలో కకావికలు కాకుండా ఇరుదేశాలూ తక్షణం యుద్ధం ఆపాలని చైనా, రష్యా, టర్కీ దేశాలు విజ్ఞప్తి చేస్తున్నాయి. ఇరాన్‌లోని అణు కేంద్రాలపై దాడి చేయడం వల్ల అంతర్జాతీయ భద్రతకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని రష్యా హెచ్చరించింది.



# జలజగడం తప్పదా?

ప్రపంచంలోనే ఉద్రిక్తతలు నెలకొన్న ప్రదేశాలలో దక్షిణాసియా కూడా ఒకటిగా పేరొందుతున్నది. అందుకు ప్రధాన కారణంగా భారత్ – పాకిస్తాన్‌ల మధ్య నెలకొన్న యుద్ధ పూరిత వాతావరణం, పాకిస్తాన్ భారత్‌లో ప్రోత్సహిస్తున్న సీమాంతర ఉగ్రవాదం, జమ్మూ కశ్మీర్ అంశమంపై తరచూ అంతర్జాతీయ వేదికలపై పాకిస్తాన్ లేవనెత్తుతున్న అభ్యంతరాలు అని చెప్పవచ్చు. ఇక బంగ్లాదేశ్, నేపాల్, మయన్మార్, శ్రీలంక వంటి దేశాలలో నెలకొన్న అస్థిర పరిస్థితులు కూడా మరో కారణం. అయితే, తాజాగా ఈ జాబితాలో పెహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో సింధూ జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేయడంతో సింధూ జలాలు కూడా చేరాయి. ఈ ఒప్పందం గురించి రెండు దేశాల ప్రజలలో తగు అవగాహన లోపించడం, స్థానిక రాజకీయ నాయకులు తమ జాతీయ ప్రయోజనాలను పణంగా పెట్టి ఈ ఒప్పందాన్ని చేసుకున్నారని 1960 నాటి పాలకులపై నిందలు మోపడం మినహా అందులో ఇమిడి ఉన్న సాంకేతిక, చారిత్రక అంశాలపై ఉన్నత రాజకీయ వర్గాలలో సైతం తగు రాజకీయ అవగాహన లేదని చెప్పవచ్చు. కీలక అంశం ఏమిటంటే ఈ ఒప్పందం తయారీలో రెండు దేశాలలోని రాజకీయ నాయకులు, దౌత్య అధికారులు గాని చెప్పుకోదగిన పాత్ర పోషించలేదు. ప్రపంచ బ్యాంకు (అప్పట్లో అంతర్జాతీయ అభివృద్ధి, పునర్నిర్మాణ బ్యాంకు) మధ్యవర్తిత్వంతో రెండు దేశాల మధ్య ఏర్పడిన నీటి పంపిణీ ఒప్పందం. దీనిని ప్రపంచంలోనే అత్యంత విజయవంతమైన జలఒప్పందంగా పరిగణిస్తున్నారు. అనేక ఘర్షణలు, యుద్ధాలు, వివాదాలనుతట్టుకొని నిలబడింది. ఈ ఒప్పందంపై 1960 సెప్టెంబర్ 19న అప్పటి భారత ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ, పాకిస్తాన్ అధ్యక్షుడు ఆయూబ్ ఖాన్‌లతో పాటు ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు కూడా సంతకం చేశారు. నెహ్రూ ప్రజాస్వామికంగా ఎన్నికైన నాయకుడైతే, సైనిక తిరుగుబాటుతో ఆయూబ్ ఖాన్ అధికారంలోకి వచ్చి ఓ విధంగా నిరంకుశ పాలన జరుపుతున్నారు. ఈ ఒప్పందం కోసం సుదీర్ఘంగా భౌగోళిక అంశాలను పరిశీలన జరిపి, ఇంజినీర్లు రూపొందించారు. ఒక విధంగా అప్పట్లో పాకిస్తాన్‌లో ప్రజాస్వామిక ప్రభుత్వం నెలకొని ఉంటే ఈ ఒప్పందం సాధ్యమయ్యేడిది కాదు. ఒప్పందం అమలు విషయంలో ఎన్ని సమస్యలు వస్తున్నప్పటికీ 60 ఏళ్లపాటు నిరాటంకంగా కొనసాగింది. ఒప్పందం కుదిరిన నాలుగేళ్లకే నెహ్రూ మృతి చెందగా, ఆయూబ్ ఖాన్ సుదీర్ఘకాలం పాకిస్తాన్‌లో ఆధిపత్యం వహించారు. భారతదేశం కూడా వ్యూహాత్మకంగా ఈ ఒప్పందం అమలును నిలుపుదల చేసింది గాని, రద్దు చేసుకోలేదు. అంటే, మారిన సాంకేతిక, భౌగోళిక అంశాలను దృష్టిలో ఉంచుకొని తిరిగి ఒప్పందాన్ని తగు సవరణలతో కొనసాగింపుకు సుముఖంగా ఉన్నట్లు సంకేతాలు ఇవ్వడం గమనార్హం. దౌత్యపరంగా పాకిస్తాన్‌పై ప్రయోగించిన బ్రహ్మాస్త్రం వంటిదని చెప్పవచ్చు. ఈ ఒప్పందంపై అప్పట్లోనే భారతదేశంలో తీవ్ర వ్యతిరేకత ఎదురైంది. నవంబర్, 1960లో పార్లమెంట్‌లో జరిగిన చర్చలో పలువురు కాంగ్రెస్ ఎంపిలు ఒప్పందంపై ఆగ్రవేశాలు వ్యక్తం చేశారు. ఈ ఒప్పందం నదీ జలాలను పంచుకోవడం గురించి కాదని, నదులను పంచుకోవడం అని గుర్తించాలి. ఒప్పందం కోసం అత్యంత జటిలమైన సంప్రదింపులు సుదీర్ఘకాలం సాగాయి. 1996లో బంగ్లాదేశ్‌తో కుదుర్చుకున్న గంగా జలాల ఒప్పందం అందుకు భిన్నమైనది. అది కేవలం నదీజలాల పంపిణీకి సంబంధించింది. రెండు పొరుగు దేశాల మధ్య ఓ విధమైన ద్వేషం నెలకొని, పరస్పరం విశ్వాసం లోపించిన సమయంలో ఓ విధమైన ఆచరణాత్మకమైన ఏర్పాటుగా ఈ ఒప్పందం కుదరడం చరిత్రాత్మక పరిణామమే. పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థ మొత్తం సరిహద్దు అవతలి నుండి వచ్చే నదీజలాలపై ఆధారపడి ఉంది.




# 21న కన్నప్ప ప్రీ రిలీజ్ ఈవెంట్

### - ప్రభాస్ వస్తాడా అన్నదే ప్రశ్న

మంచు విష్ణు హీరోగా, ముకేశ్ కుమార్ సింగ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న పౌరాణిక చిత్రం 'కన్నప్ప'. జూన్ 27న విడుదల కాబోతున్న ఈ భారీ చిత్రంలో పలువురు స్టార్ అందరు భాగం అవుతున్నారు. కానీ ప్రేక్షకులను థియేటర్లకు రపించేది మాత్రం ప్రభాస్ ఒక్కరే అన్నది ఇండస్ట్రీలో స్పష్టంగా వినిపిస్తున్న మాట. ఈ విషయాన్ని విష్ణు కూడా బాగా తెలుసుకున్నారు. అందుకే సినిమా ట్రైలర్‌లో ప్రభాస్‌కి ఎక్కువ స్క్రీన్ స్పేస్ ఇచ్చేలా ప్లాన్ చేశారు. ఈ చిత్రంలో ప్రభాస్ పాత్ర సుమారు అరగంట పాటు ఉండనుందని, ఇది తన కెరీర్‌లో ప్రత్యేకంగా నిలిచే సినిమా అవుతుందని ప్రభాస్ కూడా ఇప్పటికే పలు సందర్భాల్లో చెప్పుకొచ్చారు. అయితే తాజాగా ఈ మూవీ ప్రీ-రిలీజ్ ఈవెంట్‌కు సంబందించిన వార్త వైరల్ అవుతుంది. జూన్ 21న హైదరాబాద్‌లో సాయంత్రం 6 గంటలకు ఈ ప్రీ-రిలీజ్ వేడుక ఘనంగా జరగనుంది. ఇందులో నటించిన స్టార్ అందరితో పాటు మిగతా టీమ్ మొత్తం హాజరు కానుంది. కానీ ప్రభాస్ హాజరవుతాడా? అన్నది పెద్ద ప్రశ్నగా మారింది. ఇక ప్రభాస్ కూడా హాజరైతే ఈ ఈవెంట్‌కి మరింత జోష్ వస్తుందని అందరూ ఆశిస్తున్నారు. ఇప్పటికే మోహన్ బాబు వ్యక్తిగతంగా ఫోన్ చేసి ప్రభాస్‌ను ఆహ్వానించాడట. మరి చూదాం డార్లింగ్ వస్తారో రారో..



# పూలవనంలో తూనీగలా...



# స్టన్నింగ్ ఫిగర్‌తో మైమరిపించే లుక్స్ !

# నేరుగా ఓటిటిలోకి ఉప్పకప్పరంబు




ఇండస్ట్రీలో కొన్ని కలయికలను అసలు ఎవరూ ఊహించలేం. అలాంటి కలయికల్లో ఒకటి సుహాస్, కీర్తి సురేష్ . వీరిద్దరి కాంబోలో 'ఉప్పు కప్పురంబు' అనే సినిమా తేరకెక్కిన్న సంగతి తెలిసిందే. అని. ఐ. వి శశి దర్శకత్వంలో ఈ సినిమాకు వసంత్ మరళీ కృష్ణ కథ అందించగా, ఎల్లనార్ ఫిల్మ్స్ ప్రై. లి బ్యానర్ పై రాధికా లావు నిర్మిస్తున్నారు. 90ల బ్యాక్ డ్రాప్ లో రూపొందిన ఈ సినిమాలో సెటైర్, కామెడీతో పాటూ ఓ సామాజిక సమస్య గురించి కూడా ప్రస్తావించినట్టు మేకర్స్ తెలిపారు. ఈ సినిమా ఆహ్లాదకరంగా, సెటైరికల్ గా ఉంటూనే ఆడియన్స్ ను ఎంతో ఆలోచింపచేసేదిగా ఉండనుండట.కాగా ఈ చిత్రం థియేటర్లలో కాకుండా నేరుగా ఓటీటీలో రిలీజ్ కానుంది. ఇప్పటికే ఓటీటీ రిలీజ్ డేట్‌ను కూడా అనౌన్స్ చేశారు మేకర్స్ .. 'ఉప్పు కప్పురంబు' సినిమా జులై 4 నుంచి ప్రపంచ వ్యాప్తంగా 240కు పైగా దేశాల్లో ప్రైమ్ వీడియోలో స్పెషల్ గా ప్రీమియర్ కానున్నట్టు తెలిపారు. తెలుగులో రిలీజ్ కానున్న ఈ సినిమా తమిళ, హిందీ, మలయాళ, కన్నడ భాషల్లో డబ్బింగ్ తో అందుబాటులోకి రానుంది. అయితే ఇప్పటికే టీజర్ ఆకట్టుకోగా..తాజాగా ఈ మూవీ ట్రైలర్ కూడా రిలీజ్ చేశారు. కాగా ట్రైలర్ గనుక పరిశీలిస్తే.. ఊరి స్మశానంలో ఇంకా కేవలం నలుగురికి మాత్రమో చోటు ఉంటుంది. ఊరి పెద్దగా అధికారంలోకి వచ్చిన కీర్తి సురేష్ దాని ఎలా సాల్వ్ చేసింది? అనేది స్టోరి. కాగా విలేజ్ డ్రాప్ లో పూర్తి ఎంటర్‌ట్రైనింగ్ మూవీ గా వస్తున్న ఈ మూవీలో కీర్తి లుక్ మొత్తం మార్చేసింది. చాలా రోజులకు బాబుమోహాన్ మంచి కం బ్యాక్ ఇచ్చినట్లు తెలుస్తోంది. సుహాస్ కూడా మంచి కామెడీ టైమింగ్ తో ఆకట్టుకున్నారు. టోటల్ గా ట్రైలర్ మాత్రం కాస్త కన్ఫ్యూజన్ గాను ఇటు ఎంట్టంల్గ÷నింగ్ గాను ఆకట్టుకుంది.




# 8 వసంతాలతో లక్ పరీక్షించుకోనున్న కేరళ కుట్టి

మలయాళ ఇండస్ట్రీ నుండి ఎంతో మంది ముద్దుగుమ్మలు టాలీవుడ్‌లో తమ లక్ పరీక్షించుకునేందుకు వస్తుంటారు. అలా వచ్చిన మరో ముద్దుగుమ్మ అనంతిక సనిల్ కుమార్. 15 ఏళ్లకే యాక్టింగ్ కెరీర్‌లోకి అడుగుపెట్టింది ఈ కేరళ కుట్టి. బేసికల్లీ క్లాసిక్ డ్యాన్సర్. యాక్టింగ్ పై ప్యాషన్‌తో నటనవైపు అడుగులేసిన అనంతిక రాజమండ్రి రోజ్ మిల్క్ చిత్రంతో టాలీవుడ్ తెరంగేట్రం చేసింది. మ్యాడ్‌లో నార్నే నితిన్‌కు జోడీగా నటించి బ్లాక్ బస్టర్ హిట్‌ను తన ఖాతాలో వేసుకుంది. కానీ ఆ ఆనందాన్ని మిగల్చేదు తమిళ ఇండస్ట్రీ. కోలీవుడ్‌లో నటించిన రెండు చిత్రాలు రైడ్, లాల్ సలామ్ బాక్సాఫీస్ దగ్గర బోల్తా పడ్డాయి. దీంతో కెరీర్ డైలామాలో పడిపోతున్న టైంలో వచ్చిందే 8 వసంతాలు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న 8 వసంతాలు మరికొన్ని గంటల్లో టాలీవుడ్ ప్రేక్షకులను పలకరించబోతోంది. పొయోటిక్, ఫీల్ గుడ్ మూవీగా తీసుకు వస్తున్న ఈ సినిమా కథ ఆమె చుట్టూనే తిరుగుతోంది. అయితే కుబేరకు పోటీగా రాబోతుంది. స్టార్ హీరోలకే థియేటర్లకు రావడం కష్టమౌతున్న ఈ టైంలో ఓ ఉమెన్ సెంట్రిక్ అండ్ లవ్ స్టోరీతో వస్తున్నసినిమా కోసం థియేటర్లకు వస్తారా అన్న డౌట్ వస్తోంది.



# నేడు కుబేర మూవీ విడుదల

### - ఎపిలో టిక్కెట్ల పెంపుకు అనుమతి




నాగార్జున, ధనుష్, రష్మిక కీలక పాత్రల్లో నటించిన చిత్రం 'కుబేర' శేఖర్ కమ్ముల దర్శకుడు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ మూవీ జూన్ 20న తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల కానుంది. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్‌లో టికెట్ ధరల పెంపునకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. మల్టీప్లెక్స్, సింగిల్ స్క్రీన్ థియేటర్స్‌లో రూ.75 వరకూ పెంచుకునే వెసులుబాటు కల్పించింది. సినిమా విడుదలైన తేదీ నుంచి 10 రోజుల పాటు ఈ ధరలు అమల్లో ఉండనున్నాయి. మరోవైపు తెలంగాణలో మాత్రం టికెట్ ధరల విషయంలో ఎలాంటి మార్పు లేదు. ఈ విషయమై చిత్ర బృందం ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోలేదని సమాచారం. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని మల్టీప్లెక్స్, సింగిల్ స్క్రీన్ థియేటర్స్‌లో టికెట్ ధరలు యథాతథంగా ఉండనున్నాయి.ఇక 'కుబేర' మూవీ రన్‌టైమ్ అందరినీ ఆశ్చర్య పరుస్తోంది. సెన్సార్‌బోర్డు ఈ మూవీకి యూ/ఏ సర్టిఫికెట్ ఇచ్చింది. బోర్డు సూచనల మేరకు మార్పు చేర్పులు చేసిన తర్వాత 182 నిమిషాల 38 సెకన్ల నిడివితో 'కుబేర' థియేటర్స్‌లో విడుదల కానుంది. అంటే 3 గంటల 2 నిమిషాలకు పైనే మూవీ రన్‌టైమ్ ఉండటం గమనార్హం. ఇప్పటివరకూ అగ్ర కథానాయకులు, భారీ విజువల్ ఎఫెక్ట్స్ కలిగిన చిత్రాలు మాత్రమే 3 గంటలకు పైన ఉన్నాయి. సోషల్ డ్రామా ఈ స్థాయిలో రన్‌టైమ్ కలిగి ఉండటం సినిమా కంటెంట్‌పై టీమ్‌కు ఉన్న నమ్మకాన్ని చెప్పకనే చెబుతోంది. మూడు గంటల పాటు శేఖర్ కమ్ముల ఏం చెప్పబోతున్నారా? అని అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అలాగే తెలుగు, తమిళ వెర్షన్ రన్‌టైమ్‌లో స్వల్ప మార్పు ఉంది. తెలుగులో ఒక నిమిషం నిడివి తక్కువతో థియేటర్‌లో ప్రదర్శితం కానుంది. ఈ విషయాన్ని స్వయంగా దర్శకుడు శేఖర్ కమ్ముల వెల్లడించారు. సాంకేతికంగా ఏర్పడిన సమస్య కారణంగా అలా కట్ చేయాల్సి వచ్చిందని, ఈ మార్పు కథపరంగా ఎలాంటి ప్రభావం చూపదని తెలిపారు.

# పెద్ది సినిమా నుంచి మరో లుక్ విడుదల

రామ్ చరణ్ హీరోగా, జాన్వీ కపూర్ హీరోయిన్‌గా బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న మోస్ట్ అవైటెడ్ చిత్రం 'పెద్ది'. ఇప్పటికే భారీ హైప్‌ను సెట్ చేసుకున్న ఈ ప్రాజెక్ట్ లో చాలామంది క్రేజీ స్టార్‌లు భాగమవుతున్నారు. వారిలో ఓటిటిలో సంచలనంగా నిలిచిన 'మిర్జాపూర్' సిరీస్ ఫేమ్.. మున్నా భయ్యా అంటేనే గుర్తుకు వచ్చే దివ్యేంద్ర శర్మ కూడా ఉన్నారు. ఈ సినిమాలో దివ్యేంద్ర శర్మ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఇటీవల విడుదలైన అతడి ఫస్ట్ లుక్ పోస్టర్ మంచి స్పందన రాబట్టింది. తాజాగా మేకర్స్ మున్నా భయ్యా పుట్టినరోజు సందర్భంగా మరో స్పెషల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో దివ్యేంద్ర క్రికెట్ బాల్ పట్టుకుని మాస్ లుక్‌లో పవర్‌ఫుల్ అవతారంలో కనిపిస్తున్నాడు. కాగా అతను ఈ సినిమాలో 'రామ్ బుజ్జి' అనే పాత్రలో కనిపించనున్నారని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఇప్పటికి ఈ పోస్టర్ సోషల్ మీడియాలో ట్రెండింగ్ అవుతుండగా ఫ్యాన్స్‌లో హైప్ పెంచేస్తోంది. ఈ భారీ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. వృద్ధి సినిమాస్ నిర్మాణం వహిస్తున్న ఈ సినిమా వచ్చే ఏడాది మార్చి 27న గ్రాండ్‌గా విడుదల కానుంది.

